www.prajasakti.com
ప్రజాశక్తి
గురువారం 8 డిసెంబర్ 2022




## వైభవంగా పెద్దదర్గా గంధోత్సవం

**కడప అర్బన్ :** ప్రపంచ ప్రసిద్ధి గాంచిన కడప అమీన్‌పీర్ దర్గా ఉరుసు ఉత్సవాల్లో భాగంగా రెండో రోజు బుధవారం రాత్రి గంధోత్సవం వైభవంగా నిర్వహించారు. పీఠాధిపతి ఆరిఫుల్లా హుసేనీ ఇంటి నుంచి గంధం తీసుకుని మేరవణితో హజరత్ సూఫీ సర్ మస్త్ సాని చిల్లాకష్ ఖ్వాజా సయ్యద్ షా ఆరిఫుల్లా మహమ్మద్ మొహమ్మదుల్ చిష్టివుల్ ఖాదరి స్వామి వారికి ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. అనంతరం గంధం సమర్పించారు. అనంతరం భక్తులకు గంధాన్ని పంపిణీ చేశారు. రాత్రి 10 గంటలకు ముషాయిరా హాల్లో ఖావ్వలి కార్యక్రమం నిర్వహించారు. అంతకు ముందు ఉదయం 10 గంటలకు దర్గా నుంచి మాలంగ్ షా మేరవణిగా కడప నగరం నాగరాజుపేటలోని బాధులా సా మాఖాన్‌కు చేరుకుని ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించి తిరిగి దర్గాకు చేరుకున్నారు.

**దర్గాను దర్శించుకున్న సినీ నటులు :** అమీన్‌పీర్ దర్గాను సినీనటులు దర్శించుకున్నారు. సీనియర్ నటుడు పృధ్వీరాజ్, ఎపి04 రామాపురం సినిమా హీరో రామ్ జక్కల, హీరోయిన్ అఖిల ఆకర్షణ, డైరెక్టర్ హేమారెడ్డి, అడిషనల్ డిఎపి వినయ్ కుమార్, ప్రొడక్షన్ మేనేజర్ శివ కుమార్ హనుమంతు, యాక్టర్ సునీల్ మల్లెం, బృందం సభ్యులు ప్రత్యేక ప్రార్థనలు చేశారు. దర్గా విశిష్టతను అడిగి తెలుసుకున్నారు.

# ఆ తల్లికి ఎంత కష్టమొచ్చిందో...!

- బిడ్డలకు నిప్పంటించిన తల్లి..ఒకరు మృతి
- తానూ ఆత్మహత్యాయత్నం..రక్షించిన స్థానికులు
- కర్నాటక రాష్ట్రంలో వెలుగులోకి ఘటన

**ప్రజాశక్తి-మదనపల్లె అర్బన్**

అన్నమయ్య జిల్లాలో విషాదకర సంఘటన చోటు చేసుకుంది. ఆ తల్లికి ఏమి కష్టమొచ్చిందో గానీ తన ఇద్దరి పిల్లలకు నిప్పు అంటించి తానూ ఆత్మ హత్యాయత్నానికి పాల్పడింది. మదనపల్లి నియోజకవర్గంలోని రామసముద్రం మండలానికి చెందిన ఓ మహిళ బుధవారం కర్నాటక రాష్ట్రంలో తన ఇద్దరు బిడ్డలకు నిప్పంటించి తాను కూడా ఆత్మహత్య చేసుకుని చనిపోవడానికి ఎత్నించిన ఘటన వెలుగులోకి రావడం స్థానికంగా తీవ్ర కలకలం రేపుతోంది. పేగుతెంచుకు పుట్టిన బిడ్డలకు నిప్పంటించి తాను కూడా ఆత్మహత్య చేసుకుని చనిపోవాలనుకున్న అమానవీయ ఘటన కర్నాటక రాష్ట్రంలో జరిగిందని రామసముద్రం పోలీసులు తెలిపారు. ఈ దురాగతానికి ఒడిగట్టిన ఆ తల్లికి ఏం కష్టమొచ్చిందో ఏమో కఠినమైన నిర్ణయం తీసుకుంది. ఇద్దరు ఆడ బిడ్డలకు నిప్పటించిన తల్లి కళ్ల ముందే కాలిపోతుంటే చూస్తూ ఉండిపోయిందే తప్ప



తన ఇద్దరు బిడ్డలకు నిప్పంటించిన తల్లి

కాపాడలేని నిస్సహాయరాలుగా మారింది ఆ తల్లి. తాను కూడా మంటల్లో దూకి చనిపోవాలనుకునే లోపే చుట్టు పక్కల వారు ఆమెను కాపాడారు. మృత్యువుతో పోరాడు తున్న పసిపాపను ఆస్పత్రికి, మరో పాప మృతదేహాన్ని ఆస్పత్రిలోని మార్చురీకి పోలీసులు తరలిం చారు. గుండెలు పిండేసే ఈ విషాదకర ఘటనకు వడిగట్టిన మహిళది రామసముద్రం మం డలం, ఉలపాడు పంచాయతీ, బుసాని కురప్పల్లి గ్రామానికి చెందిన బుసన్న గారి శంకరప్ప లలితమ్మల కూతురు జ్యోతి అని పోలీసులు నిర్ధారించారు. కులాంతర వివాహం చేసుకుని సంసారాన్ని కష్టాల కడలిలో కొనసాగించలేక ఈమె బిడ్డలతో పాటు చనిపోవాలని ఈ కఠిన నిర్ణయం తీసుకుంది. ముందుగా తన ఇద్దరు కుమార్తెలకు నిప్పంటించినట్లు ప్రాథమిక దర్యాప్తులో తెలిసిందని పోలీసులు చెబుతున్నారు.

# సైనికుల సేవలు వెలకట్టలేనివి : కలెక్టర్



సైనికుల ఫొటోల పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న కలెక్టర్ గిరీష

**ప్రజాశక్తి - రాయచోటి**

దేశ సమగ్రతను కాపాడటంలో సైనికుల సేవలు వెలకట్టలేనివని కలెక్టర్ గిరీష అన్నారు. జిల్లాలోని సైనికులు, మాజీ సైనికులు, వారి కుటుంబ సభ్యులకు సాయుధ దళాల పతాక దినోత్సవ శుభాకాంక్షలను ఆయన ఈ సందర్భంగా తెలియజేశారు. సాయుధ దళాల పతాక దినోత్సవం సందర్భంగా బుధవారం జిల్లా కేంద్రంలో నిర్వహించిన సాయుధ నిధి విరాళాల సేకరణ కార్యక్రమాన్ని కలెక్టర్ చేతుల మీదుగా ప్రారంభించారు. సాయుధ దళాల పతాక దినోత్సవ నిధికి తమ వంతు బాధ్యతగా కలెక్టర్ విరాళం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశ రక్షణకు సైనికులు చేస్తున్న సేవలు వెలకట్టలేనివన్నారు. దేశం కోసం ఎంతోమంది ప్రాణత్యాగం చేశారని, వారికి ప్రజలంతా రుణపడి ఉండాలన్నారు. భారత సైనిక దళాలు, మొక్కవోని దీక్షతో చూపిన దేశభక్తి, సాహసం, త్యాగాలపై దేశం గర్విస్తోందన్నారు. పాకిస్థాన్, చైనా యుద్ధ సమయాల్లో, కార్గిల్ యుద్ధంలో ప్రకృతి వైపరీత్యాల సమయంలో సైనికుల ధైర్య సాహసాలు, తెగువకు జాతి యావత్తు గర్విస్తోందన్నారు. ఎంతో మంది సైనికులు దేశ రక్షణలో ప్రాణాలు అర్పించారన్నారు. వీర జవాన్లకు వందనం సమర్పించేందుకు, వారి కుటుంబాలకు చేయూతనిచ్చేందుకు సాయుధ దళాల పతాక దినోత్సవాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. పతాక నిధికి విరాళాలు అందిస్తే ఆదాయ పన్ను రాయితీ లభిస్తుందన్నారు. సాయుధ దళాల పతాక నిధికి ప్రజలు విరాళాలు ఇవ్వాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో జిల్లా సైనిక్ సంక్షేమ శాఖ అధికారి ఐజే రఘురామయ్య, సూపర్డెంట్ ప్రమోద, మాజీ సైనికుల అసోసియేషన్ ప్రతినిధి దిలీప్ రెడ్డి, మాజీ సైనికులు, ఎన్ సిసి ఆఫీసర్, ఎన్ సిసి విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

# 'నిర్ధేశించిన లక్ష్యాలను అధిగమించాలి'

**ప్రజాశక్తి - రాయచోటి**

జగనన్న కాలనీల్లో ఇళ్ల నిర్మాణాలు ఊపందుకునేలా కృషి చేసి నిర్దేశించిన లక్ష్యాలను సాధించాలని కలెక్టర్ గిరీష అధికారులను ఆదేశించారు. బుధవారం కలెక్టరేట్‌లోని మినీవీడియో కాన్ఫరెన్స్ హాలు నుండి నవరత్నాలు - పేదలందరికీ ఇళ్లు కింద జగనన్న కాలనీలలో చేపట్టిన ఇళ్ల నిర్మాణాల పురోగతి, ఆయుష్మాన్, వాలంటీర్‌ల ఖాళీల భర్తీ, గడప గడపకు మన ప్రభుత్వంలో మంజూరైన పనుల గ్రౌండింగ్, తదితర వాటిపై హౌసింగ్ డిఇలు, ఎఇలు, ఇంజినీరింగ్ అసిస్టెంట్లు, ఎంపిడిఒలు, మునిసిపల్ కమిషనర్‌లతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా గిరీష మాట్లాడుతూ అధికారులు క్షేత్రస్థాయిలో పర్యవేక్షణ చేస్తేనే పురోగతి కనిపిస్తుందన్నారు. ఎంపిడిఒలు తమ స్థాయిలో సమీక్ష నిర్వహించి ఇళ్ల నిర్మాణంలో పురోగతి కనిపించేలా చర్యలు తీసుకోవాలన్నారు. ఇళ్ల నిర్మాణం వీలైనంత త్వరగా పూర్తయ్యేందుకు ఒక్కో లబ్ధిదారునికి రూ.35 వేలు రుణం ఇప్పించేలా చర్యలు తీసుకోవాలని డిఆర్‌డిఎ పీడీని ఆదేశించారు. జిల్లాలో 11,039 మందికి ఇంటి నిర్మాణం కోసం రుణం ఇప్పించాల్సిందని, త్వరగా రుణం ఇప్పించాలని సూచించారు. రాజంపేట మండలంలోని పులపత్తూరు జగనన్న కాలనీలో ప్రాధాన్యత క్రమంలో ఇళ్ల నిర్మాణం వేగవంతం చేయాలన్నారు. ఇందులో 411 మ్యాపింగ్, జియో ట్యాగింగ్ 355, 402 రిజిస్ట్రేషన్ చేశారని, మ్యాపింగ్, జియో ట్యాగింగ్, రిజిస్ట్రేషన్ ప్రిపరేటరీ వర్కులన్నీ కూడా త్వరగా పూర్తి చేయాలి అన్నారు. బిల్స్ పెండింగ్ లేకుండా ఎప్పటికప్పుడు అప్లోడ్ చేయాలన్నారు. గత వారం నుంచి ఇంటి నిర్మాణంలో పురోగతి లేదని, అధికారులందరూ సీరియస్‌గా తీసుకొని వచ్చే వారం నాటికి పురోగతి కనిపించాలన్నారు. ప్రతి ఒక్కరు నిర్దేశించిన లక్ష్యాలను సాధించేలా కృషి చేయాలన్నారు. పిఎంఎవై గ్రామీన్‌లో మంజూరైన అన్నింటికీ ఎఫ్‌టిఒలు జనరేట్ చేయాలన్నారు. ఈ ప్రక్రియ రెండు రోజుల్లో పూర్తి చేయాలన్నారు. పీఎంఏవై గ్రామీణ్ ఇళ్ల నిర్మాణం గ్రౌండింగ్ మీద ప్రత్యేక దృష్టి సరించాలన్నారు. ఇంకా ప్రారంభంకాని ఇంటి నిర్మాణాలు వెంటనే ప్రారంభించేలా చర్యలు తీసుకోవాలన్నారు. బిబిఎల్‌లో ఉన్నవన్నీ బిఎల్ కు, బిఎల్ లో ఉన్న అన్ని ఆర్ ఎల్, ఆర్ ఎల్ లో ఉన్నవన్నీ ఆర్ సి దశకు తీసుకురావాలని, ఇంటి నిర్మాణంలో స్టేజ్ అప్డేషన్ ఖచ్చితంగా కనిపించాలన్నారు. హౌసింగ్ డిఇలు సచివాలయులకు వెళ్లి ఇళ్ల నిర్మాణంలో ఎందుకు పురోగతి రావటం లేదో మానిటరింగ్ చేయాలన్నారు. వచ్చేవారం నాటికి పురోగతి కనపడాలన్నారు. మనబడి నాడు నేడు, ఇల్ల నిర్మాణాలకు ఇసుక సమస్య తలెత్తకుండా చూసుకోవాలన్నారు. జిల్లాలో సచివాలయ పరిధిలో ఖాళీగా ఉన్న వాలంటీర్ల ఖాళీలను భర్తీ చేయాలని ఎంపీడీఓలను కలెక్టర్ సూచించారు. ఎంపీడీఓలు అంగన్వాడి, సంక్షేమ వసతి గృహాలను తరచూ తనిఖీలు చేయాలని ఆదేశించారు. గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో మంజూరైన పనులన్నీ గ్రౌండ్ అయ్యేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఎల్లుండి నుంచి వర్షాలు ఉన్నాయని అంటున్నారని, అధికారులందరూ జిల్లా, మండల కేంద్రాల్లో అందుబాటులో ఉండి అప్రమత్తంగా ఉండాలన్నారు. సమీక్షలో విఎస్ డబ్ల్యూ ఎస్ ఏఓ మనోహర్ రాజు, గృహ నిర్మాణ శాఖ పిడి శివయ్య, డిఆర్‌డిఎ పీడీ సత్యనారాయణ, సిపిఒ కృష్ణనాయక్, జిల్లా అధికారులు, ఎంపీడీఓలు, హౌసింగ్, మున్సిపల్ కమిషనర్లు తదితర అధికారులు పాల్గొన్నారు.



సమీక్షా సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ గిరీష

# అక్రమ రవాణాపై అప్రమత్తంగా ఉండాలి : ఎస్‌పి

**ప్రజాశక్తి - రాయచోటి టౌన్**

ఎర్రచందనం అక్రమ రవాణాను అరికట్టేందుకు అప్రమత్తంగా ఉండాలని ఎస్‌పి హర్షవర్ధన్‌రాజు అన్నారు. బుధవారం జిల్లా పోలీసు ప్రధాన కార్యాలయంలో ఎర్రచందనం కేసులకు సంబంధించి రాజంపేట సబ్ డివిజన్ పరిధిలోని పోలీసు అధికారులతో నేర సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎర్రచందనం అక్రమ రవాణా కేసులలో చాలాకాలంగా పరారీలో ఉన్న ముద్దాయిలను అరెస్టు చేయడానికి ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసి వెంటనే పట్టుకోవాలని కోరారు. పెండింగ్ కేసులలో త్వరగా చాట్ సీట్లను కోర్టులో దాఖలు చేయాలని పేర్కొన్నారు. ఎర్రచందనం అక్రమ రవాణాపై ప్రత్యేక దృష్టి సారించి కింద స్థాయి నుండి సమాచార వ్యవస్థను బలోపేతం చేసుకుని వారి ద్వారా దాడులు నిర్వహిస్తూ ఉండాలని ఆదేశించారు. ఎర్రచందనం అక్రమ రవాణా చేస్తున్న అనుమానం కలిగిన వారిని తహశీల్దార్ వద్ద గాని ఆర్‌డిఒ వద్ద గాని బైండోవర్ చేయాలని సూచించారు. ఎర్రచందనం అక్రమ రవాణా ఎక్కువగా జరుగుతున్న రహదారులలో సాయుధ బలగాలతో ఆకస్మికంగా వాహనాలు తనిఖీ చేయాలని సూచించారు. చెక్ పోస్టులకు సాయుధ బలగాలను తరలించడం జరిగిందని వాహన తనిఖీలు మరింత కట్టుదిడ్డంగా నిర్వహించాలని సూచించారు. చాలాకాలంగా పెండింగ్‌లో ఉన్న ఎన్‌బిడబ్ల్యుని సర్కిల్ వైస్ ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసి సర్వ్ చేయాలని ఆదేశించారు. కార్యక్రమంలో రాజంపేట డిఎస్‌పి జి.శివ భాస్కర్‌రెడ్డి, లక్కిరెడ్డిపల్లి సిఐ వరప్రసాద్, రాజంపేట సబ్ డివిజన్ పరిధిలోని సిఐలు ఎస్ఐలు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న ఎస్‌పి హర్షవర్ధన్‌రాజు

## నేడు అభివృద్ధి ప్రణాళికపై సమావేశం

**రామాపురం:** గ్రామ పంచాయతీల అభివృద్ధి ప్రణాళికపై సర్పంచ్‌లు, ఎంపిటిసిలకు గురువారం స్థానిక ఎంపిడిఒ కార్యాలయ సభాభవనంలో సమావేశం ఉంటుందని ఎంపిడిఒ హైదర్‌వల్లి పేర్కొన్నారు. బుధవారం ఆయన మాట్లాడుతూ మండల, గ్రామ స్థాయి అధికారులు, పంచాయతీ కార్యదర్శులకు కూడా శిక్షణ ఉంటుందన్నారు. గ్రామాలలో జరిగే అభివృద్ధికి సంబందించిన ప్రణాళికలు సిద్ధం చేయడంపై ఒక్క రోజు శిక్షణ ఉంటుందన్నారు. ప్రజాప్రతినిధులు, అధికారులు అందరూ హాజరుకావాలని కోరారు.



సమావేశంలో మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే రమేష్‌కుమార్‌రెడ్డి

## టిడిపి హయాంలోనే మైనార్టీలకు స్వర్ణయుగం

**- మాజీ ఎమ్మెల్యే ఆర్.రమేష్ కుమార్‌రెడ్డి**

**ప్రజాశక్తి - రాయచోటి**

రాష్ట్రంలోని ముస్లిం మైనార్టీలందరూ తెలుగుదేశం పార్టీ వైపు చూస్తున్నారని 2024 సార్వత్రిక ఎన్నికల్లో ముస్లిం మైనార్టీలు తెలుగుదేశం పార్టీకి సంపూర్ణ మద్దతు ఇస్తారని మాజీ ఎమ్మెల్యే ఆర్.రమేష్ కుమార్‌రెడ్డి పేర్కొన్నారు. బుధవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ ప్రతి ఏడాది ముస్లిం మైనార్టీలకు కేటాయించిన బడ్జెట్ పూర్తి స్థాయిలో ఖర్చు చేసిందన్నారు. తెలుగుదేశం పార్టీ అధికారంలో ఉన్నప్పుడు 2015-16లో రూ.540 కోట్లు, 2016-17లో రూ.710 కోట్లు, 2017-18లో రూ.840 కోట్లు, 2018-19లో రూ.1140 కోట్ల నిధులు కేటాయించిందని పేర్కొన్నారు. సంక్షేమ పథకాల ద్వారా అర్హులైన మైనార్టీలకు ఇచ్చామన్నారు. దుల్హన్ పథకం ద్వారా పేద ముస్లిం యువతల వివాహాలకు ఒక్కొక్కరికి రూ.50 వేలు చెల్లించమన్నారు. విదేశీ విద్యోన్నతి పథకం ముస్లిం విద్యార్థులకు నైపుణ్యాలు పెంచేందుకు సిల్క్ డెవలప్మెంట్ కార్పొరేషన్ ద్వారా ప్రత్యేక శిక్షణలు ఇచ్చామని తెలిపారు. ఇమాములకు గౌరవేతనం రంజాన్ నెలలో ముస్లింలకు మైనార్టీలకు రంజాన్ తోఫాతో పాటు మైనార్టీ కార్పొరేషన్ ద్వారా అర్హులైన పేదలకు స్వయం ఉపాధి పొందుటకు తక్కువ వడ్డీ శాతంతో రుణాలు అందజేశామన్నారు. ప్రస్తుతం వైసిపి ప్రభుత్వం మైనార్టీల సంక్షేమాన్ని గాలికి వదిలి వారిని ఓటు బ్యాంకు చూసుకున్నారు తప్ప వారి అభివృద్ధి సంక్షేమానికి కృషి చేయలేదన్నారు. పట్టణంలో దాదాపు రెండు నెలలు తాను ఇంటింటికి వెళ్లి రాష్ట్రానికి ఇదేమి కర్మ కార్యక్రమంలో నిర్వహించి ప్రజల్లో మమేకమవుతానని చెప్పారు. వచ్చే ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ అఖండ మెజారిటీతో విజయం సాధిస్తుందని ధీమా వ్యక్తం చేశారు. కార్యక్రమంలో రాష్ట్ర టిడిపి కార్యదర్శి గాజుల ఖాదర్ బాషా,పట్టణ అధ్యక్షులు బోనమల ఖాదరవల్లి, రూరల్ అధ్యక్షులు మురికినాటి వెంకటసుబ్బారెడ్డి, ఆసుపత్రి అభివృద్ధి కమిటీ మాజీ చైర్మన్ హుసేన్, హతవుళ్ళ, మన్సూర్, సోనీరాజ్ కలిమ్, కొట్టే చలపతి, మాజీ కౌన్సలర్ మహబూబ్ భాష, అత్తర్ జావిద్, అమవాస్య రెడ్డెయ్య, జాబిర్, ఇలియాజ్, మహమ్మద్ జాఫర్, జమిల్, ఆహ్మద్, మూజీబ్ బర్కత్, ఫయాజ్, మాబు అలీ, మైనార్టీ మహిళా నాయకురాలు నసీబ్ జాన్‌రెడ్డి పాల్గొన్నారు.

## ప్రమాణ స్వీకారానికి తరలిరండి

**ప్రజాశక్తి-రాయచోటి**

పిసిసి నూతన అధ్యక్షులుగా మాజీ ఎంఎల్‌సి గిడుగు రుద్రరాజు ఈనెల 9న విజయవాడలో బెంజ్ సర్కిల్‌లోని వేదిక కళ్యాణ మండపంలో ప్రమాణ స్వీకారం చేయనున్నారని, ప్రమాణ స్వీకారోత్సవ కార్యక్రమానికి జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పార్టీ అనుబంధ సంఘాల నాయకులు అందరూ పెద్ద ఎత్తున పాల్గొని జయప్రదం చేయాలని కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జి అల్లాబకష్ పిలుపునిచ్చారు. బుధవారం స్థానిక పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. రుద్రరాజు పిసిసి అధ్యక్షుడిగా, డాక్టర్ తులసి రెడ్డి పిసిసి మీడియా చైర్మన్‌గా, రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్లుగా మస్తాన్‌వలి, జంగా గౌతమ్, సుంకర పద్మశ్రీ, రాకేష్ రెడ్డి ప్రమాణ స్వీకారం చేయనున్నారని తెలిపారు సమావేశంలో జిల్లా డిసిసి ప్రెసిడెంట్ ఎస్ఎండి గౌస్, ఎస్సీ సెల్ అధ్యక్షులు చెన్నకృష్ణ పాల్గొన్నారు.

## శివాలయానికి భూమిపూజ

**ప్రజాశక్తి - రాయచోటి**

పట్టణంలో మాసాపేట శివాలయం నిర్మాణానికి బుధవారం భూమిపూజ కార్యక్రమం నిర్వహించారు. మాజీ టిటిడి పాలక మండలి సభ్యులు, రాయచోటి తెలుగుదేశం పార్టీ నాయకులు సుగవాసి ప్రసాద్‌బాబు పాల్గొని పూజ చేసి నిర్మాణ కార్యక్రమం ప్రారంభించారు. కార్యక్రమంలో సుగవాసి శ్రీనివాసులు, సుగవాసి విద్యాధర్, కోలా అయవారయ్య, ఎస్‌పి.రాయుడు, కుప్పాల కిషోర్, మన్నేరు రాజా, కొట్టే శేఖర్, సుగవాసి మురళి, నార్జాల సుబ్రమణ్యం, ప్రసాద్, మేకల పరమేష్, కదిరి రామమూర్తి, సుగవాసి బలరాం, కిరణ్, సంపత్ శీనా పాల్గొన్నారు

# నాడు-నేడు పనులు వేగవంతం చేయాలి



సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ గిరీష

**ప్రజాశక్తి - రాయచోటి**

ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న రెండవ దశ మనబడి నాడు-నేడు పనులు వేగవంతంగా పూర్తి చేయాలని కలెక్టర్ గిరీష సంబంధిత అధికారులను ఆదేశించారు. బుధవారం కలెక్టరేట్‌లోని మినీ వీడియో కాన్ఫరెన్స్ హాలు నుండి రెండవ దశ మనబడి నాడు-నేడు పనుల పురోగతిపై ఎంఇఒలు, ప్రధానోపాధ్యాయులు, ఎపిఎంలు, ఫీల్డ్ ఇంజనీర్లతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పనుల నిర్వహణలో వేగం తగ్గిందని ఇకనుంచి వేగం పెంచాలన్నారు. ప్రభుత్వం వేల కోట్ల రూపాయలు ఖర్చు చేసి పనులు చేపట్టడం జరుగు తుందని అధికారులు బాధ్యతతో పనులు చేయించాలన్నారు. పనులు నిర్లక్ష్యం చేస్తే సంబంధిత అధికారులపై చర్యలు తప్పవని హెచ్చరించారు. పనులకు ఎక్కడైనా ఇసుక సమస్య ఉన్నట్లయితే వెంటనే ఆర్‌డిఒలు, తహశీల్దార్లకు తెలియజేసి సమస్య పరిష్కరించుకోవాలన్నారు. స్టీలు, సిమెంటు సమస్య తలెత్తకుండా అవసరం మేరకు ముందస్తు ఇన్డెంట్లు పంపాలన్నారు. పనులు జరుగుతున్న అన్ని మండలాలలో 100 శాతం ఎక్స్ పెండీచర్ జనరేట్ చేయాలని ఇందులో నిర్లక్ష్యం చూపరాదన్నారు. జిల్లాలో 11 అంగన్వాడీ భవన నిర్మాణాలకు స్థల సమస్య వల్ల పనులు ప్రారంభించలేదని వెంటనే ఈ సమస్యను పరిష్కరించుకొని పనులు ప్రారంభించాలని ఐసిడిఎస్ పీడీకి సూచించారు. మనబడి నాడు-నేడు పనులకు సంబంధించి నాణ్యమైన వస్తువులు కొనుగోలు చేయాలని, పాఠశాలలో గతానికి ఇప్పటికీ స్పష్టమైన మార్పు కనిపించే విధంగా ప్రతి పని నాణ్యత ప్రమాణాలతో చేపట్టాలన్నారు. నాణ్యతలో ఏమాత్రం రాజీ పడద్దని హెచ్చరించారు. అధికారులు క్షేత్రస్థాయిలో పనులు పరిశీలించి చిన్న చిన్న సమస్యలు ఉన్నట్లయితే అక్కడికక్కడే పరిష్కరించుకొని ముందుకు వెళ్లాలన్నారు. జిల్లాకు సంబంధించి 1019 పాఠశాలలు, అంగన్వాడీ కేంద్రాలు, 21 జూనియర్ కళాశాలలో రెండవ దశ నాడు నేడు పనులు జరుగుతున్నాయని ప్రభుత్వం నిర్దేశించిన గడువు లోపల ఈ పనులన్నీ పూర్తి చేసేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. జగనన్న విద్యా కానుక ద్వారా ఒకటి నుంచి 10 వ తరగతి చదివే విద్యార్థులకు బూట్లు ఇవ్వడం జరుగుతుందన్నారు. ఇందుకు సంబంధించి విద్యార్థుల పాదాల కొలతలు జాగ్రత్తగా తీసుకుని ఈనెల 12వ తేదీ లోపల జెవికె ఆప్ నందు అప్లోడ్ చేయాలన్నారు. కార్యక్రమంలో డిఇఒ రాఘవరెడ్డి, సమగ్ర శిక్ష ఇఇ మురళీధర్, ఐసిడిఎస్ ఇన్‌ఛార్జి పీడీ శశికళ పాల్గొన్నారు.

# కనీస వేతనం రూ.26 వేలు ఇవ్వాలి

**సిఐటియు జిల్లా కార్యదర్శులు**
**సిహెచ్.చ.చంద్రశేఖర్, చిట్వేలి రవికుమార్**

**ప్రజాశక్తి-రాజంపేట అర్బన్**

విఆర్ఎలకు కనీస వేతనం రూ.26 వేలు ఇవ్వాలని సిఐటియు జిల్లా కార్యదర్శులు సిహెచ్.చ.చంద్రశేఖర్, చిట్వేలి రవికుమార్ డిమాండ్ చేశారు. రాజంపేట డివిజన్ విఆర్ఎల సంఘం నూతన కమిటీ ఎన్నిక స్థానిక ఎన్‌జిఒ కార్యాలయంలో బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి ఎన్నికల ముందు పాదయాత్రలో భాగంగా విజయవాడలో విఆర్ఎల ధర్నాలో పాల్గొని తమ ప్రభుత్వం వస్తే రూ.18 వేలు వేతనం పెంచుతానని హామీ ఇచ్చారని పేర్కొన్నారు. ప్రభుత్వం వచ్చి మూడున్నరేళ్లు అవుతున్నా ఒక్క రూపాయి వేతనం పెంచలేదన్నారు. పెంచకపోగా గత ప్రభుత్వంలో సిఐటియు పోరాటం చేసి సాధించుకున్న 300 డిఎ రికవరీ చేశారని పేర్కొన్నారు. ఇది రివర్స్ ప్రభుత్వమా అని విమర్శించారు. మాట తప్పని, మడమ తిప్పని ముఖ్యమంత్రి జగన్ మాట తప్పారా, మడమతిప్పారా అని నిలదీశారు. ఇంకా ఆశలు ఉన్నాయని, ఇప్పటికైనా చెప్పిన మాటకు కట్టుబడి ఖచ్చితంగా రాష్ట్రంలో 30 వేల మంది విఆర్ఎలుగా పని చేస్తున్నారని, వారి కనీస వేతనం చెప్పిన ప్రకారం రూ.18 వేలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ప్రస్తుత ధరలతో పోల్చుకుంటే అది కూడా ఏమాత్రం సరిపోదని, కనీస వేతనం రూ.26 వేలు అమలు చేయాలని డిమాండ్ చేశారు. జిఒ ప్రకారం ఇంటి స్థలం, ఐదు ఎకరాల భూమి, ఇవ్వాలని కోరారు. వారసత్వం నామినీలను పర్మినెంట్ చేయాలన్నారు. మోటార్ బైక్ సబ్సిడీ లోన్ ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఖాళీ పోస్టులు భర్తీ చేయాలని, అటెండర్లు, వాచ్మెన్లు, డ్రైవర్లు, విఆర్ఎ, విఆర్ఒ ఖాళీ పోస్టులు అర్హత ఉన్న వారితో భర్తీ చేయాలని డిమాండ్ చేశారు. విఆర్ఎ జిల్లా కన్వీనర్ అల్లా బకాష్ మాట్లాడుతూ పోరాటానికి సిఐటియు అండతోనే అనేక హక్కులు సాధించుకున్నామని, సమస్యల పరిష్కారం కోసం సిఐటియుతోనే కలిసి పని చేస్తామని, అందరూ ఐక్యంగా ఉండాలని, కలిసి పోరాడాలని పిలుపునిచ్చారు. కొందరు విచ్చిన్న శక్తుల పట్ల జాగ్రత్తగా ఉండాలని హెచ్చరించారు. అనంతరం నూతన కార్యవర్గం ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు ప్రకటించారు. రాజంపేట డివిజన్ విఆర్ఎల సంఘం అధ్యక్షులుగా కొరముట్ల సుధాకర్, ప్రధాన కార్యదర్శిగా, పి.మధు, కోశాధికారిగా అల్లం చంద్రకాంత్, ఆర్గనైజింగ్ కార్యదర్శిగా మోడీ ప్రసాద్, ఉపాధ్యక్షులుగా కె.లక్ష్మీకర్, సి.కుమార్, డి.నరసింహులు, ఎం.కోటి, సహాయ కార్యదర్శులుగా సి.శివయ్య, ఎస్.నవనీత్, ఎం.వెంకటసుబ్బయ్య, యు.సురేంద్ర, మరో రెండు కో-ఆప్షన్‌తో నూతన కమిటీ ఏకగ్రీవంగా ఎన్నుకున్నారని అల్లా బకాష్ ప్రకటించారు. కార్యక్రమంలో జిల్లా కో-కన్వీనర్ భోగేశ్వరయ్య, విఆర్ఎలు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న చిట్వేలి రవికుమార్



ఆర్‌డిఒకు వినతిపత్రం అందజేస్తున్న నాయకులు

## బిసిలకు అడుగడుగునా అన్యాయం

**- తెలుగు యువత రాష్ట్ర అధ్యక్షులు శ్రీరాం చినబాబు**

**ప్రజాశక్తి-మదనపల్లె అర్బన్**

వైసిపి ప్రభుత్వంలో బిసిలకు అడుగడుగునా అన్యాయం జరుగుతోందని తెలుగు యువత రాష్ట్ర అధ్యక్షులు శ్రీరాం చినబాబు అన్నారు. బుధవారం ఇదేం కర్మ మన బిసిలకు కార్యక్రమంలో భాగంగా స్థానిక సబ్ కలెక్టర్ కార్యాలయం ఎదుట నిరసన తెలిపారు. అనంతరం ఆర్‌డిఒ మురళికి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా చినబాబు మాట్లాడుతూ అనాదిగా బిసిలకు స్థానిక సంస్థల్లో 34 శాతం రిజర్వేషన్లు ఉంటే ఈ ప్రభుత్వం వచ్చాక దానిని 24 శాతానికి తగ్గించిందన్నారు. కార్పొరేషన్స్ పెట్టి కనీసం ఒక్క రూపాయి కూడా కేటాయించకపోవడం బిసిలను ఎంత తీవ్రంగా వంచిస్తున్నారో అర్థం అవుతుందని వెంటనే నిధులు కేటాయించాలని డిమాండ్ చేశారు. సబ్సిడీ రుణాలు లేకుండా చేసారని తెలిపారు. స్లాబ్ ప్లాన్ నిధులు పక్కదారి పట్టించారన్నారు. కార్యక్రమంలో బిసి నాయకులు ఎస్.ఎ.మస్తాన్, త్యాగరాజు, ప్రభాకర్ రెడ్డి, దొరస్వామి నాయుడు పాల్గొన్నారు. **వాల్మీకిపురం:** ప్రజలు పడుతున్న అవస్థల్ని బయటపెట్టి, వారిని చైతన్యపరిచి, ప్రభుత్వాన్ని ప్రజాకోర్టులో నిలబెట్టడం కోసం ఇదేం ఖర్మ రాష్ట్రానికి అనే కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు మండల పార్టీ ఉపాధ్యక్షులు బొక్కసం రామక్రిష్ణ అన్నారు.పట్టణంలోని హసన్‌ఖాన్‌వీధి, తోటవీధి, మూలక్రిష్ణబావి, జెట్టిపాళ్యెంవీధిలో ఇంటింటికి వెళ్లి కరపత్రాలు పంపిణ చేసి, ప్రజలకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో రాజంపేట పార్లమెంట్ ఆర్గనైజింగ్ సెక్రటరీ షబ్బీర్, నాయకులు బొక్కసం ఆనంద, సయ్యద్, సయ్యద్ షఫీ, అబ్దుల్ రజాక్, యూసఫ్, హనీఫ్, సైదులు, జాఫర్, మహమ్మద్ అలి, ఆదినారాయణ పాల్గొన్నారు. **పీలేరు:** టిడిపి పాలనలో అప్పటి ముఖ్యమంత్రి చంద్రబాబు రాయుడు బిసిలను అక్కువ చేర్చుకుంటే, జగన్‌రెడ్డి వారిని అడుక్కుతినేలా చేస్తున్నారని బిసి సాధికార కమిటీ రాష్ట్ర కార్యదర్శి పురం రామ్మూర్తి తెలిపారు. విలేకరులతో ఆయన మాట్లాడుతూ టిడిపి అంటేనే బిసిల పార్టీ అని, టిడిపి పాలన అంటేనే బిసిల రాజ్యమన్నారు. బిసిల కోసమే సభ అంటున్నప్పటికీ బిసిల ఆధ్వర్యంలో సభ జరపడం లేదని పేర్కొన్నారు. వీళ్లకు బిసిలను ఉద్ధరిస్తామని చెప్పుకునే అర్హత లేదన్నారు. **పెద్దమండ్యం :** మండలంలోని సిద్ధవరం పంచాయతీలో ఇదేం కర్మ మన రాష్ట్రానికి అనే కార్యక్రమం మండల కన్వీనర్ జిట్టా వెంకటరమణ ఆధ్వర్యంలో నిర్వహించారు. కార్యక్రమంలో క్లస్టర్ ఇన్‌ఛార్జి జి.వెంకటరమణ టిడిపి ఉపాధ్యక్షులు శ్రీనివాసులు, నాయకులు విశ్వనాధ్, నారా గంగాధర్, మహేశ్వర, ఓబులేసు, మధుకర్ యాదవ్ పాల్గొన్నారు.

## నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

**ప్రజాశక్తి గాలివీడు**

గాలివీడు సబ్‌స్టేషన్ పరిధిలోని అన్ని సర్వీసులకు గురువారం ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడుతుందని ఎస్ఇ నరేంద్రరెడ్డి ఒక ప్రకటనలో పేర్కొన్నారు. పట్టణంలో సింగిల్ లైన్ వైర్‌ను తొలగించి డబుల్ లైన్ వైర్‌ను ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. 24 గంటల పాటు విద్యుత్ అందించడానికి పనులు చేపడుతున్నట్లు పేర్కొన్నారు. వినియోగదారులు ఈ విషయాన్ని గమనించాలన్నారు.



గడప గడపకూ మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహిస్తున్న ఎమ్మెల్యే

## హామీలన్నీ నెరవేర్చిన ఘనత వైసిపిదే

### ఎమ్మెల్యే పెద్దిరెడ్డి ద్వారకనాథరెడ్డి

**ప్రజాశక్తి - బి.కొత్తకోట**

మేనిఫెస్టోలో ఇచ్చిన హామీలను వందశాతం నెరవేర్చిన ఘనత వైసిపి ప్రభు త్వానిదేనని ఎమ్మెల్యే పెద్దిరెడ్డి ద్వారకనాథరెడ్డి పేర్కొన్నారు. బుధవారం పెద్దతిప్పసమ ుద్రం మండలంలోని టి.సదుం, ఎర్రబల్లి, అనంతపురం సచివాలయ పరిధిలో నిర్వహిం చిన గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో పాల్గొన్నారు. ఇంటింటికి వెళ్లి ప్రజల సమస్యలు తెలుసుకుని, వాటిని పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిరుపేదల అభ్యున్నతి కోసం ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్‌మోహన్‌రెడ్డి అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టారని అన్నారు. నియోజక వర్గంలో 40 ఏళ్లుగా జరగని అభివృద్ధిని మూడేళ్లలో చేసి చూపించారని తెలిపారు. మారు మూల గ్రామాలకు సైతం మౌలిక వసతులు కల్పించామన్నారు. కార్యక్రమంలో ఎంపిపి మహమ్మద్, జెడ్‌పిటిసి శివన్న, సర్పంచులు, టి.సదుం ఎంపిటిసి జయలలిత మంజునాథ్, యస్ ఫయాజ్, వైసిపి జిల్లా ప్రచార కార్యదర్శి ఆయుబ్ బాష, నక్క మహేష్ , సబ్జీ, అభిలాష్ రెడ్డి, సాయి, పవన్ పాల్గొన్నారు.

## కుటుంబ నియంత్రణ పాటించాలి

**ప్రజాశక్తి-పీలేరు**

బిడ్డకు బిడ్డకు మధ్య ఎడం కనీసం రెండు సంవత్సరాలు పాటిస్తే తల్లి బిడ్డ సురక్షితమని, ఇందుకు తాత్కాలిక కుటుంబ నియంత్రణ పద్ధతులు చక్కగా ఉపకరిస్తాయని హెల్త్ ఎడ్యుకేటర్ కొండయ్య బాలింత మహిళలకు వివరించారు. బుధవారం తలుపుల పిహెచ్‌సి వైద్యాధికారుల ఆదేశాల మేరకు ముడుపులవేముల ఆరోగ్య కేంద్రములో పాలిచ్చు తల్లులకు కుటుంబ నియంత్రణ పద్ధతుల్లో తాత్కాలిక పద్ధతు ప్రాముఖ్యత పై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తాత్కాలిక, శాశ్వత కుటుంబ నియంత్రణ పద్ధతులు, వాటి ఉపయోగాలు గురించి అవగాహ కలిగి ఉండాలని సూచించారు. నిరోధ్, ఓరల్‌పిల్స్ ,ఐయుడి తాత్కాలిక సాధనాలు అనుకూ లమని చెప్పారు. తక్కువ వ్యవధిలో కలిగే సంతతితో సామాజిక ,ఆర్థిక, శారీరక, అనారోగ్య సమస్యలు చుట్టుముడుతాయని పేర్కొన్నారు. కార్యక్రమంలో ఎఎన్‌ఎం అసుందర ఆశ కార్యకర్తలు, బాలింత మహిళలు పాల్గొన్నారు.



ఉచిత కంటి వైద్య పరీక్షా శిబిరం నిర్వహించిన వైద్యులు

## ఉచిత కంటి వైద్యశిబిరానికి విశేష స్పందన

**ప్రజాశక్తి-పీలేరు**

పట్టణంలోని సంజయ్ గాంధీ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో నిర్వహించిన ఉచిత కంటి వైద్య శిబిరానికి విశేష స్పందన లభించింది. భాస్కర నేత్రాలయ ఆస్పత్రి, సంజయ్ గాంధీ ప్రభుత్వ డిగ్రీ కళాశాల, ఎన్‌ఎస్‌ఎస్ ఆధ్వర్యంలో ప్రిన్సిపల్ డాక్టర్ ఎం. సుధాకర్ రెడ్డి ఉచిత కంటి వైద్య శిబిరాన్ని నిర్వహించారు. డాక్టర్ సురేష్, ఆప్తోమెట్రిస్ట్ షౌకత్ అలీ బాష వంద మంది కళాశాల అధ్యాపకులు, విద్యార్థులకు కంటి చూపు పరీక్షలు చేశారు. కంటి చూపు సమస్యల నివారణకు తీసుకోవలసిన జాగ్రత్తల గురించి తగిన సూచనలు, సలహాలతో పాటు అవగాహన కల్పించారు. వైద్య సిబ్బంది మాధురి, సోనీ పాల్గొని వైద్య సేవలు అందించారు. ఈ కార్యక్రమంలో ఎన్‌ఎస్‌ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్లు సంధ్య అదూరి, చంద్రబాబు, కళాశాల వైస్ ప్రిన్సిపల్ శివరామిరెడ్డి, ఎన్‌సిసి ఆఫీసర్ డాక్టర్ ఎం. వెంకటరమణయ్య, అధ్యాపకులు డాక్టర్ జి.రమేష్, డాక్టర్ కె.రజని, రామకృష్ణ, రామచంద్రయ్య, డాక్టర్‌శేఖర్, డాక్టర్‌రమేష్, చంద్రబాబు, డాక్టర్ ఎల్. నారాయణస్వామి, నాన్ టీచింగ్ సిబ్బంది భూపతి రెడ్డి, శివకవి, ఎన్‌ఎస్‌ఎస్, ఎన్‌సిసి వాలంటీర్లు, పాల్గొన్నారు.

## 14న బి.కొత్తకోట మండల సమావేశం

**ప్రజాశక్తి - బి.కొత్తకోట**

మండల సాధారణ సర్వసభ్య సమావేశం ఈనెల 14వ తేదీన స్థానిక ఎంపిడిఒ కార్యాలయంలో నిర్వహించనున్నట్లు ఎంపిడిఒ శంకరయ్య బుధవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. మండలంలో జరుగుతున్న వివిధ రకాల అభివృద్ధి పనులు, సంక్షేమ పథకాల అమలు తీరుపై ఈ సమావేశంలో చర్చిస్తామని పేర్కొన్నారు. వివిధ శాఖలకు చెందిన అధికారులు తమ శాఖలకు సంబంధించి ప్రగతి నివేదికలను సిద్ధం చేసుకొని రావాలని సూచించారు. మండలంలో ఎంపిపి, జెడ్‌పిటిసి, ఎంపిటిసిలు, సర్పంచులు ,ప్రజాప్రతినిధులు, వివిధ శాఖల అధికారులు తప్పక హాజరు కావాలని తెలిపారు.

## 10న వాహనాలకు వేలం

**ప్రజాశక్తి-బి.కొత్తకోట**



ఎస్‌పి హర్షవర్ధన్‌రాజు ఆదేశాల మేరకు మదనపల్లి డిఎస్‌పి పర్యవేక్షణలో వివిధ కేసులో పట్టుబడిన 15 వాహనాలను ఈనెల 10న ఉదయం 11 గంటలకు పోలీస్‌స్టేషన్ ప్రాంగణంలో వేలం పాటను నిర్వహిస్తున్నట్లు ఎస్‌ఐ రామ్మోహన్ బుధ వారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. 13 ద్విచక్ర వాహనాలు, ఒక ఆటో, ఒక కారుకు వేలంపాట నిర్వహి స్తున్నట్లు చెప్పారు. ఆసక్తి కలిగిన వారు వేలంలో పాల్గొనవచ్చని తెలిపారు. వివరాలకు హెడ్‌కానిస్టేబుల్ రవీంద్రనాయక్‌ను సంప్రదించాలన్నారు.

## సాధికార సమితి అధ్యక్షులుగా శివయ్య

**ప్రజాశక్తి- చిన్నమండెం**

రాజంపేట సాధికార సమితి అధ్యక్షునిగా మండలంలోని బెస్తపల్లికి చెందిన ఉల్లి శివయ్యను ఏకగ్రీవంగా ఎన్నుకొన్నారు. ఈ సందర్భంగా శివయ్య మాట్లాడుతూ నాపై నమ్మకం ఉంచి అధ్యక్షునిగా ఏకగ్రీవంగా ఎన్నుకోవడం హర్షణీయని అన్నారు. తన నియామకానికి సహకరించిన మాజీ ఎమ్మెల్యే రమేష్ కుమార్ రెడ్డి, టిడిపి పొలిట్ బ్యూరో సభ్యులు శ్రీనివాస్ రెడ్డి, మాజీమంత్రి కొల్లు రవీంద్రలకు రుణపడి ఉంటానని చెప్పారు. మండలంలో పార్టీ బలోపేతానికి శక్తివంచన లేకుండా కృషి చేస్తానని పేర్కొన్నారు. కార్యక్రమంలో చెన్న కృష్ణారెడ్డి , అలాగాని రెడ్డప్ప, హరి అమర్నాథరెడ్డి పాల్గొన్నారు.

## పరిసరాలు శుభ్రంగా ఉంచుకోవాలి

**ప్రజాశక్తి - ప్రొద్దుటూరు (పుట్టపర్తి సర్కిల్)**

పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలని శుక్రవారం అందరూ డ్రైడే ఫ్రైడే పాటించాలని కామనూరు పిహెచ్‌సి వైద్యాధికారి డా.శ్రీనివాసులు, చెన్నమరాజుపల్లె సచివాలయకార్యదర్శి కిరణ్ కుమార్ రెడ్డి పేర్కొన్నారు. మండల పరిధిలోని నాగాయపల్లె గ్రామంలో డెంగీ కేసు నమోదు కావడంతో గ్రామంలో వైద్య శిబిరం ఏర్పాటు చేసి మందులు పంపిణీ చేశారు. నీరు ఉన్న చోట అబేట్ ద్రావణం పిచికారీ చేశారు. గ్రామంలో లార్వా సర్వే జ్వరాలపై సర్వే చేపట్టారు.పాఠశాలలో విద్యార్థుల ఆరోగ్య వివరాలను తెలుసుకున్నారు. కార్యక్రమం లో సూపర్ వైజర్ వరప్రసాద్,చంద్రకళ,ఆరోగ్య కార్యకర్తలు యశోద, చంద్రశేఖర్ ఆశా కార్యకర్తలు బిందు,ప్రభావతి పాల్గొన్నారు.

# ఖైదీల ఆరోగ్యం పట్ల జాగ్రత్తగా ఉండాలి

### సీనియర్ సివిల్ జడ్జి, డిఎల్ఎస్ఎ సెక్రటరీ ఎస్.కవిత

**ప్రజాశక్తి - కడప**

ఖైదీల ఆరోగ్య విషయాల పట్ల వైద్యులు ఎప్పటికప్పుడు తగు జాగ్రత్తలు పాటించాలని సీనియర్ సివిల్ జడ్జి, డిఎల్ఎస్ఎ సెక్రటరీ ఎస్ కవిత అన్నారు. బుధవారం జడ్జి ఎస్. కవిత మహిళ కారాగారాన్ని సందర్శించారు. అక్కడ న్యాయ విజ్ఞాన సదస్సును నిర్వహించారు. జైలు పరిసరాలను పరిశీలించడం జరిగింది, తగు సూచనలు అక్కడి సిబ్బందికి చేశారు. ఖైదీల ఆరోగ్య విషయాలపట్ల వైద్యులు ఎప్పటికప్పుడు తగు జాగ్రత్తలు పాటించాలని అన్నారు. ఉచిత న్యాయ సహాయం గురించి వివరించారు. లీగల్ సర్వీసెస్ ఆక్ట్ గురించి వివరించారు. పారా లీగల్ వాలంటీర్లు, ప్యానల్ న్యాయవాదుల యొక్క విధి విధానాలు తెలియజేశారు. ఏవైనా సమస్యలు ఉంటే జిల్లా న్యాయసేవాధికార సంస్థ, కడప వారి దృష్టికి తీసుకొని రావచ్చని సూచించారు. కార్యక్రమంలో మహిళ కేంద్ర కారాగార జైలర్, డిప్యూటీ జైలర్, సిబ్బంది, మహిళ ఖైదీలు పాల్గొన్నారు.



కేంద్ర కారాగారంలో మాట్లాడుతున్న జడ్జి ఎస్.కవిత



విద్యార్థులకు బహుమతులు అందజేస్తున్న సంఘం అధ్యక్షుడు సుబ్బ నరసారెడ్డి

## విద్యార్థుల సేవలకు ప్రోత్సాహం

**ప్రజాశక్తి -పుల్లంపేట**

మండలంలోని సభా ప్రాంగణములో ఇటీవల జరిగిన కృత్రిమ అవయవాల కొలతల, పంపిణీ కార్యక్రమంలో ఎస్‌బివిడి జూనియర్ కళాశాల విద్యార్థులు విభిన్న వాలంటీర్లుగా ప్రతిభావంతులకు సేవలందించారు. ఎంతో అద్భుతంగా విభిన్న ప్రతిభావంతులకు వారు చేసిన సేవకు గుర్తుగా షీల్డ్, ప్రశంసా పత్రముతో విద్యార్థులకు ప్రిన్సిపల్ బాలాజీరాజు సత్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మా విద్యార్థులను సేవ చేసేందుకు అవకాశం కల్పించిన విభిన్న ప్రతిభావంతుల సమైక్య సేవా సంఘానికి కృతజ్ఞతలు తెలిపారు. పెడదారిన పడుతున్న నేటి యువత ఇలాంటి సేవా కార్యక్రమాల వైపు వారిని మల్లించ గలిగితే వారు సేవాతత్పరతతో సన్మార్గములో నడిచేందుకు వీలవుతుందని అన్నారు. భవిష్యత్తులో మేము చేసే ప్రతి కార్యక్రమములో యువతకు ఎక్కువ ప్రాధాన్యత కల్పిస్తామని సంఘ అధ్యక్షుడు సుబ్బనరసారెడ్డి తెలిపారు. తోటి వారికి సేవ చేయడం విద్యార్థులు ఈ దశ నుంచే అలవర్చుకోవాలన్నారు. తోటి వారికి సేవ చేయడంతో పాటు విద్యార్థులు బాగా చదివి మంచి మార్కులతో ఉత్తీర్ణసాధిం చి పాఠశాలకు, తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకరావాలని అన్నారు. కార్యక్రమంలో విద్యార్థులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## ఘనంగా దత్త జయంతి వేడుకలు

**ప్రజాశక్తి -వీరబల్లి**

మండల కేంద్రంలోని షిర్డీసాయి మందిరంలో బుధవారం దత్త జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఆలయంలో సుప్రభాత సేవలతో మొదలుకొని దత్తాత్రేయ స్వామి, సాయిబాబా మూల విరాట్లకు పంచామృత అభిషేకం చేశారు. దేవాలయ ఆవరణం భక్తులతో కిటకిటలాడింది. ఆలయ అర్చకులు రాఘ వేంద్ర స్వామి సత్యనా రాయణ వ్రతాన్ని నిర్వహించారు. భక్తులు కొరకు దీప శ్రీనివాస రెడ్డి దంపతులు, చంద్రమ్మ, కుళాయి రెడ్డి దంపతులు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో ఎంపిపి గాలివీటి రాజేంద్రనాద్ రెడ్డి, మురళీమోహన్ రెడ్డి, గాలివీటి ధర్మారెడ్డి, ఆలయ చైర్మన్ రామకృష్ణమరాజు, విఆర్‌డిఎస్ సురేంద్రారెడ్డి ,మండలంలోని భక్తులు పాల్గొన్నారు.



సమావేశంలో ప్రసంగిస్తున్న ప్రిన్సిపల్ బి.పురుషోత్తం

## సైనిక కుటుంబాలకు అండగా ఉందాం

**ప్రజాశక్తి-రాజంపేట అర్బన్ :**

ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఎన్‌సిసి విభాగం కోఆర్డినేటర్ విజయ భాస్కర్ ఆధ్వర్యంలో బుధవారం సాయుధ దళాల పతాక దినోత్సవం నిర్వహించారు. ఈ కార్య క్రమంలో కళాశాల ప్రిన్సిపల్ డా.బి.పురుషోత్తమ్ విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ దేశంకోసం తమ ప్రాణాలను అర్పించిన సైనికుల త్యాగాలను కొనియాడారు. ఇలా ప్రాణాలు అర్పించిన వారి కుటుంబాలను ఆదుకోవాలనే ఉద్దేశంతో సాయుధ దళాల పతాక దినోత్సవం ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ప్రజల వద్ద నుండి నిధులు సేకరించి త్యాగధనులైన వారి కుటుంబాలను ఆర్థికంగా ఆడుకోవడానికి సహకారం అందిస్తారని తెలిపారు. ప్రజలు తమకు తోచిన విధంగా విరాళాలు ఇచ్చి దేశ భక్తిని చాటుకోవాలని కోరారు. కార్యక్రమంలో అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది తమ వంతు విరాళాలు అందజేశారు.

## కరాటేలో విద్యార్థుల ప్రతిభ

**ప్రజాశక్తి - వేంపల్లె**



ప్రతిభ చూపిన విద్యార్థులతో రామాంజనేయరెడ్డి

దక్షిణ భారత కరాటే ఛాంపియన్ షిప్ పోటీల్లో స్వామి వివేకానంద పాఠశాల విద్యార్థులు ప్రతిభ చూపినట్లు కరస్పాండెంట్ రామాంజనేయరెడ్డి తెలిపారు. కరాటేలో ప్రతిభ చూపిన విద్యార్థులకు బుధవారం కరస్పాండెంట్ రామాంజనేయురెడ్డి అభినందించారు. ఎబి మార్షల్ ఆర్ట్స్ అకాడమీ కర్నూలు ఆధ్వర్యంలో రెండవ దక్షిణ భారత కరాటి చాంపియన్ షిప్ పోటీలు జరిగినట్లు చెప్పారు. ఈ పోటీల్లో తమ పాఠశాల విద్యార్థులు ఆయా కేటగిరిలో ప్రాల్గొన్నారని చెప్పారు. 12 సంవత్సరాల విభాగంలో సివి సుబ్బరాయుడు, తరుణ్, 13 సంవత్సరాల విభాగంలో ఎమ్ అంజన్ కుమార్ రెడ్డి, తరుణ్ కుమార్ రెడ్డి, జోగేశ్వరరెడ్డి, షణ్ముఖ సాయి, 14 సంవత్సరాల విభాగంలో కార్తిక్ రెడ్డిలు వెండి, రజిత పథకాలను సాధించినట్లు తెలిపారు. కరాటిలో విద్యార్థులు ప్రతిభ చూపేందుకు మాస్టర్ విజయ్ కృషి కూడ ఉందని అన్నారు. కరాటిలో విద్యార్థులు ప్రతిభ చూపడంతో ఉపాధ్యాయులు, పాఠశాల సిబ్బంది హర్షం వ్యక్తం చేశారు.

# సాయుధ దళాల సేవలు వెలకట్టలేనివి : డిఆర్ఒ



ఎన్‌సిసి కేడెట్స్‌కు విరాళాన్ని అందిస్తున్న డిఆర్ఒ గంగాధర గౌడ్

**ప్రజాశక్తి - కడప**

మొక్కవోని దీక్షతో దేశం కోసం ప్రాణాలర్పిస్తున్న సాయుధ దళాల సేవలు వెలకట్టలేనివని వారి సేవలు నేటి యువతకు ఎంతో స్ఫూర్తిదాయకమని జిల్లా రెవెన్యూ అధికారి గంగాధర గౌడ్ ప్రశంసించారు. బుధవారం సాయుధ దళాల పతాక దినోత్సవాన్ని పురస్కరించుకొని జిల్లా సైనిక సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో చేపట్టిన విరాళాల సేకరణ కార్యక్రమాన్ని కలెక్టరేట్ లోని తన చాంబర్ లో డిఆర్ఒ గంగాధర గౌడ్ ప్రారంభించారు.ఎంతో మంది సైనికులు దేశ రక్షణ కోసం తమ ప్రాణాలను అర్పించి అమరులయ్యారని కొనియాడారు. భారత సైనిక దళాలు, మొక్కవోని దీక్షతో చూపుతున్న దేశభక్తి, సాహసం, వారి త్యాగ నిరతి పట్ల దేశం యావత్తు గర్విస్తోందన్నారు. కార్గిల్ పోరాట సమయంలోనూ, జమ్మూ కాశ్మీర్ పరోక్ష యుద్ధంలోను, ప్రకృతీ వైపరీత్య సమయాల్లోనూ దేశ సరిహద్దుల్లో మన సైనికుల ధైర్యసాహసాలు, తెగువకు జాతి యావత్తూ గర్విస్తోందని అన్నారు. దేశం కోసం ప్రాణ త్యాగాలు చేసిన వారికి, వారి కుటుంబాలకు మనమందరం ఎంతో రుణపడి ఉన్నామన్నారు. దేశం మొత్తం గర్వించే సైనికుల వీర సాహసం, త్యాగ నిరతి పట్ల ప్రతి ఒక్క పౌరుడూ స్పందించాలన్నారు. సాయుధ దళాల సంక్షేమం కోసం జిల్లాలోని వివిధ ప్రాంతాల్లో ఎన్ సిసి విద్యార్థులు సేకరిస్తున్న పతాక నిధికి తన వంతుగా మొదటి విరాళం ఇచ్చి ప్రతి ఒక్కరూ తోచిన విరాళమిచ్చి దేశభక్తిని చాటుకోవాలని ఆయన పిలుపునిచ్చారు. కార్యక్రమంలో కడప ప్రభుత్వ పురుషుల డిగ్రీ కళాశాల ఎన్‌సిసి అధికారి నీలయ్య, మాజీ సైనికులు, ఎన్‌సిసి కేడెట్స్ పాల్గొన్నారు.



విద్యార్థులకు బహుమతులు అందజేస్తున్న హెచ్‌ఎం దస్తగిరి

## అభ్యసనలో విద్యార్థులు ప్రతిభ చూపాలి

**ప్రజాశక్తి - వేంపల్లె**

అభ్యసన సామర్థ్యాలు పెంపొందించుకొనేందుకు విద్యార్థులు కృషి చేయాలని తాళ్లపల్లె జిల్లా పరిషత్ పాఠశాల హెచ్‌ఎం దస్తగిరి కోరారు. మండలంలోని తాళ్లపల్లె జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో అభ్యసన సామర్థ్యాల్లో ప్రతిభ చూపిన విద్యార్థులకు బహుమతులు ప్రదానం చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ లిప్‌లో చదవడం, రాయడం అనేది విద్యార్థులు నేర్చుకోవాలని కోరారు. విద్యార్థుల్లో ముందు చదవడం, రాయడం రావాలని అప్పుడే విద్యార్థులు చదువులో రాణించేందుకు వీలు ఉంటుందని తెలిపారు. కార్యక్రమంలో తెలుగు ఉపాధ్యాయుడు చెరుకూరు శ్రీనివాసులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## పోలీస్‌స్టేషన్‌లో డిఎస్‌పి ఆకస్మిక తనిఖీ

**ప్రజాశక్తి-మైలవరం**

జమ్మలమడుగు డిఎస్‌పి నాగరాజు తలమంచి పట్నం పోలీస్‌స్టేషన్‌ను బుధవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ముందుగా స్టేషన్ లోని రికార్డులను పరిశీలించారు. కేసుల వివరాలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం స్టేషన్ పరిధిలోని పరిసరాలను పరిశీలించారు. అనంతరం మహిళా జిఎంఎస్‌కెలతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాలలో సమస్య లుంటే వెంటనే స్టేషన్‌కు సమాచారం అందించాలన్నారు. అసాంఘిక కార్యక్రమాలు పై నిఘా ఉంచాలన్నారు. గ్రామాల్లో శాంతి భద్రతలను ఎప్పటికప్పుడు పర్య వేక్షించాలని ఆదేశించారు. స్టేషన్ ఆవరణాన్ని పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. ఎస్‌ఐ గోపినాధ్‌రెడ్డికి సూచనలిచ్చారు. ఆయన వెంట జమ్మలమడుగు రూరల్ సిఐ టి.వి. కొండారెడ్డి, సిబ్బంది ఉన్నారు.

## ఓటు నమోదుకు త్వరపడండి

**ప్రజాశక్తి - కడప**

ఎమ్మెల్సీ పట్టభద్రుల ఓటర్ నమోదుకు డిసెంబర్ 9న చివరితేది అని ఓటు నమోదు చేసుకోని పట్టభద్రులు ఓటు నమోదు చేసుకోవాలని పశ్చిమ రాయలసీమ పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి వెన్నపూస రవీంద్ర రెడ్డి పేర్కొన్నారు. బుధవారం కడప నగరంలో విస్తృత ప్రచారం చేసి ఎమ్మెల్సీ అభ్యర్థిగా గెలిపించి వైసిసి ప్రభుత్వానికి మద్దతు నిలవాలని కోరారు. ప్రచారంలో భాగంగా గుడ్ మార్నింగ్ వాక్, తెలుగు గంగ, ఈపీఎఫ్ ఆఫీస్, ఎల్ఐసి, యూనియన్ బ్యాంక్ ,ప్రభుత్వ, ప్రైవేట్ కార్యాలయాలలో విస్తృత ప్రచారం చేపట్టారు. ప్రాధాన్యత ఓటు తనకు వేయాలని అభ్యర్థించారు.



మున్సిపల్ మైదానంలో వాకర్స్‌ను నుండి ఓటు అభ్యర్థిస్తున్న వెన్నపూస రవీంద్రరెడ్డి

## తేక్వాండోలో విద్యార్థుల సత్తా

**ప్రజాశక్తి - కడప**



విజేతలకు కప్‌ను అందిస్తున్న అఫ్జల్‌ఖాన్

ఈనెల 3, 4 తేదీల్లో బెంగుళూరులో నిర్వహించే జాతీయ తేక్వాండో పోటీల్లో విజయం సాధించిన విద్యార్థులు కడప నియోజకవర్గ సీనియర్ వైసిపి రాష్ట్ర కార్యదర్శి అఫ్జల్ ఖాన్ మెడల్స్‌ను బుధవారం అందజేశారు. యశ్వంత్‌పూర్ కబడ్డీ స్టేడియంలో తేక్వాండో మాస్టర్లు సిపి పెంచలయ్య, రవికుమార్ ఆధ్వర్యంలో పోటీలు నిర్వహించారు. కడప నుంచి మాస్టర్ షేక్ షంషేర్ వద్ద శిక్షణ తీసుకున్న 11మంది విద్యార్థులకు కట్టాస్ ఫైట్ గోల్డ్, సిల్వర్ మెడల్స్ లభించాయి. కార్యక్రమంలో విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.



గ్రామంలో వైద్యపరీక్షలు నిర్వహిస్తున్న డాక్టర్ ప్రసన్నలక్ష్మి

## గ్రామీణ ప్రజలకు ఫ్యామిలీ డాక్టర్ వైద్య సేవలు

**ప్రజాశక్తి- తంబళ్లపల్లి**

ప్రభుత్వ ఆదేశాల మేరకు మండలంలోని గ్రామలలో ఫ్యామిలీ డాక్టర్ వైద్య సేవలు అందిస్తున్నారు. బుధవారం గోపిదిన్నె గ్రామ సచివాలయంలో 104 వాహనం ద్వారా కోసవారిపల్లి పిహెచ్‌సి డాక్టర్ ప్రసన్నలక్ష్మి ఆధ్వర్యంలో వైద్య శిబిరం నిర్వహించారు. వృద్ధులకు, పలువురికి బిపి, షుగర్ పరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేశారు. వ్యక్తిగత పరిశుభ్రత, పరిసరాల పరిశుభ్రత పై ప్రజలకు అవగాహన కల్పించారు. సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని సూచించారు. జ్వరం, జలుబు, దగ్గు లక్షణాలు కనపడిన వెంటనే ప్రభుత్వ వైద్యశాలలో చికిత్సలు పొందాలన్నారు. కార్యక్రమంలో ఎంపిహెచ్ఇఒ రమణ, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.



జాతీయ రహదారిపై బారికేడ్లు ఏర్పాటు చేసిన పోలీసులు

## జాతీయ రహదారిపై బారికేడ్లు ఏర్పాటు

**ప్రజాశక్తి -చిన్నమండెం**

జాతీయ రహదారికి మండలం సమీపంగా ఉండటంతో రోడ్డు ప్రమాదాలను నివారించేందుకు పోలీసులు రక్షణ చర్యలు చేపట్టారు. వాహన వేగ పరిమితిని నియంత్రించి ప్రమాదాలను అరికట్టేందుకు బుధవారం జాతీయ రహదారిపై బారికేడ్లను ఏర్పాటు చేశారు. బారికేడ్లను ఏర్పాటు చేయడం పట్ల మండల ప్రజలు హర్షం వ్యక్తం చేశారు.



లాస్యప్రియను అభినందిస్తున్న ఎజిఎం డి.రమణ

## శ్లోకాల పోటీల్లో విద్యార్థినికి గోల్డ్ మెడల్

**ప్రజాశక్తి - రాయచోటి**

పట్టణంలోని శ్రీచైతన్య పాఠశాలలో 9వ తరగతి చదువుతున్న పెంజూరి లాస్యప్రియ అనే విద్యార్థిని భగవద్గీతలోని 700 శ్లోకాలను అనర్గళంగా పఠించి బంగారు పతకం సాధించింది. మైసూరులోని అవధూత దత్తపీఠాధిపతి గణ పతిసచ్చిదానందచే బంగారు పతకాన్ని అందు కుంది. ఈ సందర్భంగా పాఠశాలలో అబినందన కార్యక్రమం ఏర్పాటు చేసి విద్యార్థినిని సన్మానించారు. బంగారు పతకం సాధించిన లాస్యప్రియను కడప డివిజన్ ఎజిఎం డి.రమణ, ప్రాంతీయ సంచాలకులు పి.మ హబూబ్ బాషాలు ఃఅభినందనలు తెలిపారు. చదువుతో బాటు వక్తృత్వ, వ్యాస రచన,చిత్ర లేఖనం,ఆటలు, సాంస్కృతిక రంగాలన్నింటిలోనూ మెరుగైన ఫలితాలు సాధించాలని అన్నారు. కార్యక్రమంలో ప్రిన్సిపల్ జి.సుబ్బో జి, అకడమిక్ ఇంచార్జి కె.కుటుంబరావు, వైస్ ప్రిన్సిపల్ కె.జీవానందం, డీన్ నాగనరేంద్ర, సిబ్యాచ్ ఇంచార్జి వరప్రసాద్, తల్లిదండ్రులు శివకుమార్, ఇందుమానస పాల్గొన్నారు.

## పంటను కాపాడండి

**ఎర్రగుంట్ల :** మండలం పరిధిలోని కలమల్ల గ్రామంలో పంట పొలాల్లో పందులు పంట నష్టం చేస్తున్నాయని, పందుల బెడద లేకుండా చేయాలని సచివాలయం ఎదుట ఆదినారాయణ అనే రైతు ధర్నాకు కూర్చున్నాడు. అధికారులకు పలుమార్లు విజ్ఞప్తి చేసిన పట్టించుకోవడంలేదని ఆవేదన వ్యక్తం చేశారు. స్పందించిన పంచాయతీ సెక్రంటరీ సాంబశివరెడ్డి, సర్పంచ్ హెప్సిబా పందుల యజమానులను పిలిపించి, వెంటనే గ్రామం చుట్టుపక్కల పందులను నివారించాలని హెచ్చరించారు. పందుల బెదలేకుండా చేస్తామని అధికారులు హామీ ఇవ్వడంతో సచివాలయం ఎదుట నుంచి ధర్నా విరమించుకున్నాడు.

# క్రైం కార్నర్

## రోడ్డు ప్రమాదంలో ఒకరి తీవ్ర గాయాలు

**ప్రజాశక్తి-రామాపురం**



రోడ్డు ప్రమాదంలో గాయపడ్డ చిన్న నాగన్న

కర్నూలు-చిత్తూరు జాతీయ రహదారిలోని గంగినేరు క్రాస్ వద్ద బుధవారం జరిగిన రోడ్డు ప్రమాదంలో బండపల్లి చిన్న నాగన్న అనే వ్యక్తి తీవ్రవంగా గాయపడ్డారు. పుత్తుకూరుపల్లి చెందిన నాగన్న రాయచోటి నుండి రామాపురం వైపు ఎపి04 బివి 0387 నంబర్ గల ద్విచక్ర వాహంపై వస్తూ గంగనేరుక్రాస్ సమీపంలోకి రాగానే రోడ్డు క్రాస్ అవుతూ మళ్లీ రిటర్న్ రావడంతో వెనక వస్తున్న ఎపి18పి3200 నెంబర్ గల పోలీసు వాహనం ఢీకొంది. ఈ ప్రమాదంలో చిన్న నాగన్న తీవ్ర గాయాల పాలయ్యారు. గాయపడిన వ్యక్తిని అదే పోలీసు వాహనంలో రాయచోటి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ఈ మేరకు పోలీసులు కేసు నమోదు చేయాల్సి ఉంది.

## వరికోత యంత్రంలో పడి రైతుకు గాయాలు



గాయపడిన లోకనాథరెడ్డి

**ప్రజాశక్తి-మదనపల్లె అర్బన్**

వరికోత యంత్రంలో పడి రైతుకు తీవ్ర గాయాలైన సంఘటన వాయల్పాడు మండలంలో చోటు చేసు కుంది. భాదితుని కథనం మేరకు వివరాలు. మండలంలోని నల్లం వారి పల్లికి చెందిన లోకనాథరెడ్డి తన పొలంలో వరికోత యంత్రంతో పంట నూర్పిడి చేయించాడు. గడ్డి లాగే క్రమంలో చేయి యంత్రంలో పడి నలిగి పోయింది. తీవ్రంగా గాయపడిన బాధితుడిని కుటుంబ సభ్యులు మదనపల్లెలోని ఆస్పత్రికి తరలించారు. చికిత్స అనంతరం పరిస్థితి విషమంగా ఉండడంతో డాక్టర్లు తిరుపతి రుయాకు వెళ్లాలని సూచించారు.

www.prajasakti.com
ప్రజాశక్తి
గురువారం 8 డిసెంబర్ 2022
5
వైఎస్ఆర్





విద్యుత్ కాంతులతో పెద్దదర్గా ముస్తాబు

# ఆర్థిక ప్రగతిలో భాగస్వామ్యం కావాలి

### బ్యాంకర్ల సమావేశంలో కలెక్టర్


**ప్రజాశక్తి - కడప**

ప్రభుత్వ ఆశయాలు, లక్ష్యాలకు అనుగుణంగా సేవలందిస్తూ జిల్లా ఆర్థిక ప్రగతిలో భాగస్వాములు కావాలని జిల్లా కలెక్టర్ వి.విజయ్ రామరాజు బ్యాంకు అధికారులను ఆదేశించారు. బుధవారం స్థానిక కలెక్టరేట్‌లోని స్పందన హాలులో కలెక్టర్ అధ్యక్షతన బ్యాంకర్లతో సమీక్షా సమావేశం నిర్వహించారు. జిల్లాలో 2022-23 ఆర్థిక సంవత్సరానికి గాను 2022 సెప్టెంబర్ 30 నాటికి జిల్లా క్రెడిట్ ప్లాన్ లక్ష్యం రూ.10,682.77 కోట్లకు గాను రూ.7,516.50 కోట్ల రుణాలు మంజూరు చేసి 70.36 శాతం ఆర్థిక ప్రగతి సాధించామని అధికారులు చెప్పారు. పంట రుణాలకు సంబంధించి రూ.4,541.84 కోట్ల లక్ష్యానికి గాను రూ.2,884.43 కోట్ల రుణాలను అందజేసి 63.51 శాతం ఆర్థిక ప్రగతిని సాధించామని వివరించారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ రుణాలు అందించడంలో జిల్లా పురోగమనంలో కొనసాగుతున్నందుకు బ్యాంకర్లను అభినందిస్తున్నామన్నారు. బ్యాంకర్లు సమర్ధవంతంగా పని చేస్తేనే ఆర్థిక వ్యవస్థ మరింత దృఢంగా ఉంటుందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం పేద ప్రజల కోసం అనేక రకాలయిన సంక్షేమ పథకాలను అమలు చేస్తోందని, అందుకు సంబంధించి అన్ని రకాల బ్యాంకు శాఖలు ఆయా పట్టణ, గ్రామీణ పరిధిలో రుణ పథకాలకు అర్హత పొందిన లబ్దిదారులకు వెంటనే రుణాలు అందించాలని బ్యాంకు అధికారులను ఆదేశించారు. గ్రామాల్లోని సచివాలయాలు, ఆర్‌బికె పరిధిలో బ్యాంకింగ్ కరస్పాండెంట్ల సేవలను విస్తృతం చేయాలన్నారు. క్షేత్ర స్థాయిలో బ్యాంకు అధికారులు ప్రత్యేక క్యాంపులను నిర్వహించి పొదుపు ఖాతాల నిర్వహణపై వారికి అవగాహన కల్పించాలన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో బ్యాంకింగ్, ఆర్థిక లావాదేవీలను మరింత బలోపేతం చేయాలని కలెక్టర్ ఆదేశించారు. బడుగు బలహీన వర్గాల వారిని ఆర్థికంగా బలోపేతం చేసేందుకు ప్రభుత్వం ప్రవేశపెట్టిన 'స్టాండప్ ఇండియా' పథకానికి సంబంధించి అన్ని బ్యాంకులు రుణాలను అందించడంతో పాటు. రుణాల రికవరిని కూడా సంక్రమంగా చేపట్టాలన్నారు. ప్రభుత్వ సబ్సిడీ రుణాలకు సంబంధించి ప్రభుత్వ మార్గదర్శకాలను అనుసరించి అర్హత ఉన్న యువ పారిశ్రామిక వేత్తలు, ఔత్సాహిక పారిశ్రామిక వేత్తలకు లబ్ది చేకూర్చేలా రుణ సదుపాయాలు కల్పించాలన్నారు. కార్యక్రమంలో ముందుగా జిల్లా లీడ్ బ్యాంకు చీఫ్ మేనేజర్ దుర్గా ప్రసాద్ డిసిసి, డిఎల్ అజెండా, వివరాలను కలెక్టర్‌కు వివరించారు. సమావేశంలో నాబార్డు డిడిఎం విజయ విహారి, ఆర్‌బిఐ.మేనేజర్ అనిల్, డిఆర్‌డిఎ పీడీ పెద్దిరాజు, వ్యవసాయశాఖ జిల్లా అధికారి నాగేశ్వరరావు, పరిశ్రమల శాఖ జీఎం జయలక్ష్మి, హార్టికల్చర్, ఫిషరీస్, సెరికల్చర్ అధికారులు, డిక్కి జిల్లా ప్రతినిధి శివశంకర్, వివిధ బ్యాంకుల ప్రతినిధులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ విజయరామరాజు

# వైభవంగా పెద్దదర్గా గంధోత్సవం



ప్రార్థనలు చేస్తున్న పృధ్విరాజ్

**ప్రజాశక్తి - కడప అర్బన్**

ప్రపంచ ప్రసిద్ధి గాంచిన అమీన్ పీర్ దర్గా ఉరుసు ఉత్సవాలు బుధవారం ఘనంగా ప్రారంభమయ్యాయి. దర్గా ప్రాంగణం విద్యుత్ దీపాలతో అలంకరించారు. ఉత్సవాలకు హాజరయ్యే ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా దర్గా కమిటీ అన్ని ఏర్పాటు పూర్తి చేసింది. పోలీసులు బందోబస్తు నిర్వహిస్తున్నారు. దర్గా పరిసర ప్రాంతాలు స్థానికులతో పాటు, వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన ప్రజలకు కిటకిట లాడుతూ ఉంది. దర్గాలోని ముషాయిరా హాల్లో అమీన్ ఐటిఐ కార్యక్రమం నిర్వహించారు. అనంతరం మలంగ్ షాను దర్గా పీఠాధిపతి ఆరీఫుల్లా హుసైనీ కుర్చుబెట్టారు. పీఠాధిపతి ఇంటి నుంచి గంధం తీసుకుని మేరవణితో హజరత్ సుఫీ సర్ మస్త్ సాని చిల్లాకష్ ఖ్వాజా సయ్యద్ షా ఆరిఫుల్లా మహమ్మద్ మొహమ్మద్‌ల్ చిష్టిపుల్ ఖాదరి స్వామికి ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించి గంధం సమర్పించారు. అనంతరం ప్రజలకు గంధాన్ని పంచిపెట్టారు. రాత్రి పది గంటలకు ముషాయిరా హాల్లో గొప్ప ఖావ్వలి నిర్వహించారు.

**ఎపి04 సినిమా యూనిట్ సభ్యుల ప్రార్థనలు**

ఎపి04 రామాపురం యూనిట్ సభ్యులతో పాటు, సినినటుడు పృధ్విరాజ్ పెద్దదర్గాలో బుధవారం ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. ఈ సందర్భంగా మీడియాతో మాట్లాడుతూ 9న సినిమా విడుదలవుతుందని తెలిపారు. ప్రజలు విజయవంతం చేయాలని కోరారు. రాష్ట్రాన్ని భగవంతుడే కాపాడాలని చెప్పారు. వైసిపి పద్దతులు నచ్చకనే బయటికి వచ్చానని పేర్కొన్నారు. తనపై ఆరోపణలు చేసేవారు అల్లా సాక్షిగా ప్రమాణం చేసి చెప్పాలన్నారు.

# అవినీతికి దూరంగా విధులు నిర్వహించాలి

### ఎపి విద్యుత్ నియంత్రణ మండలి చైర్మన్ జస్టిస్ సి.వి.నాగార్జునరెడ్డి



మాట్లాడుతున్న జస్టిస్ సి. వి. నాగార్జున రెడ్డి

**ప్రజాశక్తి - కడప**

అవినీతికి దూరంగా ఉంటూ లక్ష్యాన్ని నిర్దేశించుకుని విధులు నిర్వహించాలని విద్యుత్ అధికారులకు, ఉద్యోగులకు ఆంధ్రప్రదేశ్ విద్యుత్ నియంత్రణ మండలి చైర్మన్ జస్టిస్ సి.వి. నాగార్జున రెడ్డి సూచించారు. బుధవారం స్థానిక విద్యుత్ భవన్‌లో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ లక్ష్య సిద్ధి ఉంటే ఏదైనా సాధించవచ్చన్నారు. ప్రజలకు నిస్వార్ధంతో సేవ చేయాలన్నారు. అధునాతన సాంకేతికతను సమకూర్చుకోవాలన్నారు. లోపాలను ముందస్తుగా గుర్తించి ఎప్పటికప్పుడూ సమస్యలను అధిగమించాలని తెలియజేశారు. విద్యుత్ అంతరాయాలపై ముందస్తు చర్యలు తీసుకుని వినియోగదారుల సమసయలు పరిష్కరించాలని సూచించారు. నాణ్యమైన నిరంతర విద్యుత్ సరఫరా అందించాలని ఆదేశించారు. పనులలో అశ్రద్ధ వహిస్తున్న ఉద్యోగులను వెంటనే సస్పెండ్ చేయాలని అధికారులను ఆదేశించారు. విద్యుత్ సేవలపై వియోగదారుడిని సంతృప్తి పరచకపోతే ఉద్యోగరీత్యా విఫలమయ్యారని గమనించుకోవాలన్నారు. విద్యుత్తు ప్రమాదాల నివారణకు కఠినమైన చర్యలు తీసుకోవాలన్నారు. విద్యుత్ ప్రమాదాలపై అవగాహన కార్యక్రమాలను ఏర్పాటు చేసి ప్రజలను చైతన్యవంతులను చేయాలని చెప్పారు. సిఎండి సంతోష్‌రావు మాట్లాడుతూ విద్యుత్ ప్రమాదాల నివారణ, తదితర అంశాలపై చర్యలు తీసుకుంటామని తెలియజేశారు. కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ ఎలక్ట్రిసిటీ రెగ్యులర్ కమిషన్ సభ్యులు టి రామసింగు , పి రాజగోపాల్ రెడ్డి, డైరెక్టర్ ఎన్.వి.ఎస్ సుబ్బరాజు, చీఫ్ జనరల్ మేనేజర్ ధర్మ జ్ఞాని, ఏపీ ట్రాన్స్‌పోర్టు డైరెక్టర్ ఏ.కె.వి . భాస్కర్, విద్యుత్ ఎస్ఇ ఎస్ ముని శంకరయ్య, అధికారులు పాల్గొన్నారు.



ర్యాలీ నిర్వహిస్తున్న కొల్లు రవీంద్ర, టిడిపి నాయకులు

# బిసిలను మోసం చేసిన వైసిపి

### టిడిపి పొలిట్‌బ్యూరో సభ్యులు, రాష్ట్ర బిసి సెల్ అధ్యక్షులు కొల్లు రవీంద్ర

**ప్రజాశక్తి - కడప అర్బన్**

వైసిపి అధికారంలో వచ్చాక బిసిలను మోసం చేసిందని, ఎంతో మందిని పొట్టన పెట్టుకుందని టిడిపి పొలిట్ బ్యూరో సభ్యులు, రాష్ట్ర బిసి సెల్ అధ్యక్షులు కొల్లు రవీంద్ర విమర్శించారు. బుధవారం బిసి సంక్షేమాన్ని విస్మరించిన ప్రభుత్వ తీరుకు నిరసనగా టిడిపి నాయకులు నగరంలో ర్యాలీ నిర్వహించారు. అంబేద్కర్ సర్కిల్ నుంచి కలెక్టరేట్ వరకు ర్యాలీ కొనసాగించారు. ఎల్ఐసి కార్యాలయం వద్ద పోలీసులు ర్యాలీని ఆపేశారు. పెద్దఎత్తున కలెక్టరేట్‌కు చేరుకున్న టిడిపి నాయకులు లోనికి వెళ్లేందుకు ప్రయత్నించారు. వీరిని పోలీసులు అడ్డుకున్నారు. ఈ సందర్భంగా కొల్లు రవీంద్ర మీడియాతో మాట్లాడుతూ బిసిలకు వైసిపి ప్రభుత్వం ఏమి చేసిందో చెప్పాలన్నారు. బిసి కార్పొరేషన్ చైర్మన్, డైరెక్టర్లకు కనీసం కూర్చొనేందుకు కుర్చీలు కూడా లేవన్నారు. బిసిలకు రాజ్యాధికారం కల్పించిన ఘనత ఎన్‌టిఆర్, చంద్రబాబు నాయుడుకే దక్కుతుందన్నారు. కార్యక్రమంలో పొలిట్ బ్యూరో సభ్యులు శ్రీనివాసరెడ్డి, జిల్లా అధ్యక్షులు లింగారెడ్డి, నియోజకవర్గ ఇన్‌ఛార్జీ అమీర్‌బాబు, రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శులు హరిప్రసాద్, గోవర్ధన్‌రెడ్డి, పుట్టా సుధాకర్ యాదవ్, నగర అధ్యక్షులు సానపురెడ్డి శివకొండారెడ్డి, పద్మాశాలి సాధికర సమితి రాష్ట్ర సభ్యులు మాసా కోదండరామ్, ప్రవీణ్‌కుమార్‌రెడ్డి, ముక్తియార్, సుబ్బరాయుడు, సుబ్బయ్య, ఎం.పి.సురేష్, నబికోట శ్రీనివాసులు, జిలాయావుద్దీన్, శివారెడ్డి, బండి జయశేఖర్, గుర్రప్ప, కార్యకర్తలు పాల్గొన్నారు. **ఒంటిమిట్ట :** వైసిపి ప్రభుత్వం బిసిలపై కపట ప్రేమ నటిస్తోందని మాజీ మంత్రి కొల్లు రవీంద్ర పేర్కొన్నారు. బుధవారం ఆయన ఒంటిమిట్ట కోదండరామాలయాన్ని సందర్శించారు. ఆయన వెంట ఒంటిమిట్ట టిడిపి నేతలు కొత్తపల్లి రమణ, మండల ప్రధాన కార్యదర్శి కొత్తపల్లి బొబ్బిలిరాయుడు, పార్లమెంట్ వాణిజ్య విభాగ నాయకుడు ఆంజనేయులు రెడ్డి, మాజీ ఎంపిటిసి ఓబినేని సుబ్బమ్మ, బిసి నాయకులూ బాబయ్య, చౌడయ్య పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న ఉక్కు ఐక్యవేదిక అధ్యక్షులు బి.నారాయణ

# శంకుస్థాపనలకే పరిమితం

### 'ఉక్కు' నిర్మాణానికి నిధులు కేటాయించింది లేదు
### 9 నుంచి సిపిఐ ఆధ్వర్యంలో పాదయాత్ర
### ఉక్కు ఐక్యవేదిక సమావేశంలో నాయకులు

**ప్రజాశక్తి - కడప**

టిడిపి హయంలోనూ, ప్రస్తుత వైసిపి ప్రభుత్వంలోనూ ఉక్కు ఫ్యాక్టరీ నిర్మాణం కోసం కేవలం ఆర్భాటంగా శంకుస్థాపనలు చేశారే తప్ప, అందుకు అవసరమైన నిధులు కేటాయించలేదని ఉక్కు ఐక్యవేదిక నాయకులు పేర్కొన్నారు. బుధవారం స్థానిక కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఉక్కు వైద్య వేదిక ఆధ్వర్యంలో వివిధ పార్టీల, ప్రజా సంఘాల నాయకులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉక్కు ఐక్యవేదిక ఆధ్వర్యంలో గతంలో అనేక కార్యక్రమాలు పోరాటాలు నిర్వహించామని చెప్పారు. అనేక మంది ప్రజాప్రతినిధులకు, అధికారులకు వినతి పత్రాలూ ఇచ్చామని చెప్పారు. వైసిపి, టిడిపిలు కేవలం శంకుస్థాపనలే పరిమితమయ్యాయని పేర్కొన్నారు. మూడున్నరేళ్లల్లో కేవలం కోతలు తప్ప చేసిందేమీ లేదని వాపోయారు. ఈనెల 9న సిపిఐ రాష్ట్ర కార్యదర్శి రామకృష్ణ ఆధ్వర్యంలో కన్నెతీర్థం నుంచి కడప కలెక్టరేట్ వరకు పాదయాత్ర చేయనున్నారని, ఐక్యవేదిక నాయకులందరూ పాల్గొని విజయంతం చేయాలని కోరారు. కార్యక్రమంలో ఉక్కు ఐక్యవేదిక అధ్యక్షులు బి.నారాయణ, కార్యదర్శి సి.ఆర్.వి ప్రసాద్, ఉపాధ్యక్షులు జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నీలి శ్రీనివాసరావు, ఎస్.ఎ. సత్తార్, కార్యదర్శి సగిలి గురప్ప, లోక్‌సత్తా నాయకులు శ్రీకృష్ణదేవరాయ, మైనారిటీ రైట్స్ ఫోరం రాష్ట్ర అధ్యక్షులు దస్తగిరి పాల్గొన్నారు.

# భూ సమస్యల పరిష్కారానికే భూహక్కు పథకం : కలెక్టర్

**ప్రజాశక్తి - పెండ్లిమర్రి**

భూ సమస్యల పరిష్కారం కోసమే ప్రభుత్వం భూహక్కు పథకాన్ని అమలు చేస్తోందని కలెక్టర్ విజయ్‌రామరాజు పేర్కొన్నారు. బుధవారం మండలంలోని ఎస్. రామాపురంలో జగనన్న శాశ్వత భూ హక్కు పత్రాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కొన్ని దశాబ్దాలుగా గ్రామీణ ప్రాంతాల్లో నెలకొన్న భూ సమస్యలను పరిష్కరించే దిశగా రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా దేశంలో మరెక్కడా లేని విధంగా తొలిసారిగా జగనన్న శాశ్వత భూహక్కు-భూరక్ష పథకాన్ని ప్రవేశ పెట్టి అమలు చేస్తున్నారని తెలిపారు. ఈ పథకం ద్వారా భవిష్యత్తులో ఎవరూ రికార్డులను తారుమారు చేయకుండా భూమికి సంబంధించిన డిజిటల్ రికార్డులను తయారు చేశారని చెప్పారు. శాశ్వత భూ హక్కు పథకం ద్వారా రైతుల భూములకు సంపూర్ణ రక్షణ ఉంటుందన్నారు. కార్యక్రమంలో ఎమ్మెల్యే పి. రవీంద్రనాథ్ రెడ్డి, జాయింట్ కలెక్టర్ సాయి కాంత్ వర్మ, రాష్ట్ర వ్యవసాయ శాఖ సలహాదారుడు తిరుపాల్ రెడ్డి, చింతకొమ్మదిన్నె జడ్‌పిటిసి నరేన్ రామానుజన్ రెడ్డి, ఎమ్మార్వో ఉదయభాస్కర్ రాజు, అల్తాఫ్ హుస్సేన్, ఎంపిడిఒ, ఎంపీటీసీ వల్లెపు సునీత సర్పంచ్ హుస్సేన్, నాయకులు శివారెడ్డి, నాగ మల్లారెడ్డి, గొందిపల్లి రమణారెడ్డి మండల అధికారులు, లబ్దిదారులు గ్రామస్తులు పాల్గొన్నారు.



భూ హక్కు పత్రాన్ని పంపిణీ చేస్తున్న కలెక్టర్, ఎంఎల్ఎ



వైద్య పరీక్షలు నిర్వహిస్తున్న డాక్టర్ సూర్యతేజ

## ఇంటి వద్దకే వైద్యం

**కలసపాడు :** ఫ్యామిలీ ఫిజిషియన్ కాన్సెప్ట్‌లో గ్రామాల్లోని ప్రతి ఇంటికి వద్దకే వైద్యం అందిస్తున్నామని డాక్టర్ సూర్యతేజ పేర్కొన్నారు. బుధవారం మండలంలోని లింగారెడ్డిపల్లె పంచాయతీలో 104 వైద్య సిబ్బందితో కలిసి గ్రామంలో వైద్య పరీక్షలు చేశారు. అర్హులైన వారికి మందులు పంపిణీ చేశారు. ప్రజలకు షుగర్, బిపి, పక్షవాతం , మహిళలకు రక్తహీనత, గుండె, ఊపిరితిత్తులకు సంబంధించిన పరీక్షలు అన్ని కూడా ఉచితంగా చేస్తామన్నారు. ఆయన తెలిపారు. కార్యక్రమంలో హెల్త్ కమ్యూనిటీ కో-ఆర్డినేటర్లు, ఎఎన్ఎంలు, ఆశావర్కర్లు పాల్గొన్నారు.

## సకాలంలో విధులకు హాజరు కాకపోతే చర్యలు

**కలసపాడు :** సచివాలయ సిబ్బంది విధులకు సకాలంలో హాజరు కాకపోతే చర్యలు తప్పవని సర్పంచ్ పుల్లెం గురమ్మ అన్నారు. బుధవారం లింగారెడ్డి పల్లె సచివాలయాన్ని సందర్శించారు. సచివాలయం చుట్టూ పరిసరాలు శుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. ప్రజలకు సంక్షేమ పథకాలపై అవగాహన కల్పించాలని సూచించారు.

## చార్టెడ్ అకౌంటెంట్స్ కార్యాలయం ప్రారంభం

**ప్రజాశక్తి - కడప**

స్థానిక హోలిస్టిక్ ఆస్పత్రి ఎదురుగా మొదటి అంతస్తులో ఏర్పాటు చేసిన కేతినేని నవీన్ కుమార్ చార్టెడ్ అకౌంటెంట్స్ కార్యాలయాన్ని బుధవారం ప్రారంభించారు. కార్యక్రమంలో కేతినేని నవీన్ కుమార్ తల్లిదండ్రులు కేతినేని శ్రీనివాసులు కేతినేని లక్ష్మీదేవి లతోపాటు కుటుంబ సభ్యులు కేతినేని సుబ్బరాయుడు, సాయి లహరి, బిసి సంక్షేమ సంఘం జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ గోవిందు నాగరాజు, తొగట వీర క్షత్రియ సంక్షేమ సంఘం కడప నగర కమిటీ అధ్యక్షులు కల్యా సుధాకర్, ప్రధాన కార్యదర్శి సుంకర రామచంద్రుడు, హ్యాండ్లూమ్స్ అండ్ టెక్స్టైల్స్ రిటైర్డ్ డిప్యూటీ డైరెక్టర్ గాలి పుల్లయ్య, పారిశ్రామికవేత గోవిందు శివశంకర్, బంధుమిత్రులు, స్నేహితులు పాల్గొన్నారు.



కార్యాలయ ప్రారంభ కార్యక్రమంలో అతిధిలు, కేతినేని కుటుంబ సభ్యులు

## ముద్ద చర్మ వ్యాధిపై అప్రమత్తంగా ఉండాలి

**ప్రజాశక్తి ఒంటిమిట్ట (సిద్ధవటం)**

పశువులకు వచ్చే ముద్ద చర్మ వ్యాధిపై పాడి రైతులు అప్రమత్తంగా ఉండాలని పశుసంవర్ధకశాఖ డిప్యూటీ డైరెక్టర్ రమణయ్య పేర్కొన్నారు. బుధవారం ఆయన సిద్ధవటం పశువైద్యశాలలో సిబ్బందితో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పశువులకు ముద్ద చర్మ వ్యాధి గురించి సిబ్బందికి అవగాహన తెలియజేశారు. ముద్ద చర్మ వ్యాధిపై సిద్ధవటం ఏరియాలో ఎన్ని కేసులు ఉన్నాయో అడిగి వివరాలు సేకరించారు. ముద్ద చర్మ వ్యాధి ఒక పశువు నుంచి మరొకదానికి అంటుకుంటుందని జాగ్రత్తంగా ఉండాలని సూచించారు. సిబ్బంది సమయ పాలన పాటించాలని చెప్పారు. కార్యక్రమంలో అసిస్టెంట్ డైరెక్టర్ డాక్టర్ సుబ్బరాయుడు, భాకరాపేట పశువైద్యాధికారి డాక్టర్ శివశంకర్, డాక్టర్ శ్వేత డాక్టర్ ఈశ్వర ప్రసాద్, వైద్య సిబ్బంది పాల్గొన్నారు

## సమయపాలన పాటించని సిబ్బంది

**ప్రజాశక్తి పోరుమామిళ్ల**

రంగసముద్రం గ్రామపంచాయతీ సచివాలయం-1లో బుధవారం ఉదయం 11:40 గంటలు సమయం అవుతున్నా సచివాలయ సిబ్బంది విధులకు హాజరు కాకపోవడంతో సచివాలయంలో ఖాళీ కుర్చీలు దర్శనమిచ్చాయి. వాలంటీర్లు కొంతమంది వచ్చి సిబ్బంది ఎవరు లేకపోవడంతో తంబ్ అటెండన్స్ వేయడానికి ఎదురు చూశారు. ఆ తరువాత సచివాలయ సెక్రటరీ వచ్చారు. ఆలయంపై ఆయన్ను ప్రశ్నించగా ఏవో పొంతనలేని సమాధానమిచ్చారు. ఇలాంటి స్థితిలో సచివాలయాలు కనిపిస్తుంటే జగనన్న ప్రతిష్టాత్మంగా తీసుకున్న సచివాలయ వ్యవస్థ నిర్వీర్యం కాక తప్పదని ప్రజలు విమర్శిస్తున్నారు.

## అందరి సహకారంతోనే అన్నదానం

**ప్రజాశక్తి-కాశినాయన**

మండల పరిధిలోని జ్యోతి క్షేత్రంలో కాశినాయన 27వ ఆరాధనలో నిత్య అన్నదానం ప్రజలందరి నిర్వహించామని ఆలయ కమిటీ పెద్దలు చెన్నారెడ్డి పేర్కొన్నారు. బుధ, గురువారాల్లో నిర్వహించే ఆరాధనకు లక్షలాది మంది ప్రజలు పెద్ద సంఖలో వస్తారని, వారికి అన్ని వసతులు కల్పిస్తామని తెలిపారు. బుధవారం ఆళ్లగడ్డ, చాగలమర్రి గ్రామాలకు చెందిన వారు 400 మంది వంట చేసేందుకు స్వచ్ఛందంగా వచ్చారచెప్పారు.

## పుస్తక పఠనం అవసరం

**ప్రజాశక్తి-చెన్నూరు**

విద్యార్థులలో నైతిక విలువలు, జ్ఞానం పెంపొందించడానికి పుస్తక పఠనం చాలా ముఖ్యమని ప్రధానోపాధ్యాయులు పిఉమామహేశ్వరి. విజయ రాజేశ్వరి, ఇందిర పేర్కొన్నారు. బుధవారం కొండపేట పాఠశాలలో సేవ్‌ది చిల్డ్రన్స్ సంస్థ, సన్ ఫౌండేషన్ సంస్థ ఆధ్వర్యంలో గంథాలయ పుస్తకాలను అందజేశారు. ఈ సందర్భంగా హెచ్ఎం మాట్లాడుతూ గ్రంథాలయాన్ని విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. భాషలో పటుత్వం పెంపొఒందించుకోవడానికి గ్రంథాలయం ఎంతో దోహదపడుతుందని తెలిపారు. కార్యక్రమంలో సంస్థ ప్రతినిధులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## జిల్లాకు మంచి పేరు తీసుకురావాలి

**కడప :** యువత కళల్లో మంచి నైపుణ్యం ప్రదర్శించి జిల్లాకు మంచి పేరు తీసుకురావాలని ఎస్ఎస్ఎ పిఒ ప్రభాకర్‌రెడ్డి పేర్కొన్నారు. రాష్ట్ర యువజన సర్వీసుల శాఖ స్టెప్ ఆదేశాల మేరకు బుధవారం స్థానిక కెఎస్ఆర్ఎం కళాశాలలో జిల్లాస్థాయి యువజన ఉత్సవాలు-2022 ఘనంగా నిర్వహించారు. తొలుత అతిథులు స్వామి వివేకానంద పటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యువత తలుచుకుంటే సాధ్యం కానిదంటూ ఏదీ ఉండదన్నారు. కచ్చితమైన లక్ష్యాన్ని ఎంచుకొని దాన్ని సాధించేందుకు కృషి చేయాలన్నారు. నెహ్రూ యువ కేంద్రం జిల్లా అధికారి మణికంఠ మాట్లాడుతూ యువత ఇటువంటి కార్యక్రమంలో పాల్గొని తమ ప్రతిభను వెలికి తీసేందుకు మంచి అవకాశం గా భావించి సద్వినియోగం చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో ఎంపిటిసి గురజాల పద్మజ, మైనార్టీ కార్పొరేషన్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ డాక్టర్ వల్లూరు బ్రహ్మయ్య, కెఎస్ఆర్ఎమ్ కళాశాల ప్రిన్సిపల్ విఎస్ఎన్ మూర్తి, స్టెప్ సిఇఒ సి. సాయి గ్రేస్, తాడిగొట్ల సర్పంచ్ సాలక్క అన్నారు. .

## నేడు అభివృద్ధి ప్రణాళికపై సమావేశం

**చెన్నూరు :** గ్రామపంచాయతీ అభివృద్ధి ప్రణాళిపై సమావేశం నిర్వహించనున్నట్లు ఎంపిడిఒ జాన్‌వెస్లీ పేర్కొన్నారు. బుధవారం ఆయన ఎంపిడిఒ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో మాటాడారు. పంచాయతీ అభివృద్ధికి ఏర్పాటు చేసే సమావేశానికి సర్పంచులు, మండల అధికారులు హాజరై తమ సూచనలు, సలహాలు ఇవ్వాలన్నారు.

## ఖున్ కా రిష్తా సేవలు అభినందనీయం

**ప్రజాశక్తి - కడప అర్బన్**

ఆపదలో ఉన్న వారికి రక్తదానం చేస్తున్న ఖున్ ఖా రిష్టా చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ ఎం.తారిఖ్ అలీ సేవలు అభినందనీయమని శ్రీ హరి డిగ్రీ కళాశాల కరస్పాండెంట్ జి.సుబ్బారెడ్డి అన్నారు. బుధవారం శ్రీ హరి డిగ్రీ కళాశాలలో హెడ్‌డిఎఫ్‌సి బ్యాంక్, ఖున్ కా రిష్టా సంయుక్త ఆధ్వర్యంలో మెగా రక్తదాన శిబిరం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా సుబ్బారెడ్డి మాట్లాడుతూ రక్తదానం ప్రాణదానంతో సమానమని పేర్కొన్నారు. యువత రక్తదానం చేయాలని పిలుపు నిచ్చారు. ట్రస్ట్ చైర్మన్ తారిఖ్ అలీ మాట్లాడుతూ శ్రీ హరి కళాశాల విద్యార్థులు రక్తదానం చేయడం సంతోషంగా ఉందన్నారు. బ్యాంక్ మేనేజర్ శివ ప్రకాష్ మాట్లాడుతూ 64 మంది విద్యార్థులు రక్తదానం చేశారని తెలిపారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ పి.నర్సింహారెడ్డి, బృహద బ్లడ్ బ్యాంక్ ఇన్‌ఛార్జీ శ్యాం, సన్నీ, కార్తిక్, బెనర్జీ, ట్రస్టు సభ్యులు పాల్గొన్నారు.



రక్తదాన శిబిరాన్ని ప్రారంభిస్తున్న కరస్పాండెంట్ సుబ్బారెడ్డి

## సత్ఫలితాల సాధనకే మోడల్ పేపర్లు : యుటిఎఫ్

**ప్రజాశక్తి - కడప అర్బన్**

పదవ తరగతి పబ్లిక్ పరీక్షలలో సత్ఫలితాలను సాధించేందుకే ఆంధ్రప్రదేశ్ ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ ఆధ్వర్యంలో మోడల్ పేపర్లను రూపొందించామని ఆంధ్ర ప్రదేశ్ ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్(యుటిఎఫ్) రాష్ట్ర కార్యదర్శి బి.లక్ష్మీరాజా పేర్కొన్నారు. యుటిఎఫ్ ఆధ్వర్యంలో ఐక్య ఉపాధ్యాయ ప్రచురణల పేరుతో ముద్రించబడిన పదవ తరగతి మోడల్ పేపర్ల పుస్తకాలను బుధవారం పట్టణంలోని యుటిఎఫ్ భవన్‌లో జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు మాదన విజయ కుమార్, పాలెం మహేష్ బాబు లతో కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా లక్ష్మి రాజా మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ విద్యా రంగ, ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికే పరిమితం కాకుండా సామాజిక కార్యక్రమాల్లోనూ పాల్గొంటుందన్నారు. అందులో భాగంగానే పది సంవత్సరాల నుంచి ప్రతి ఏడాదీ ప్రభుత్వ పాఠశాలలో విద్యనభ్యసిస్తున్న పదవ తరగతి విద్యార్థుల ఉత్తీర్ణతే లక్ష్యంగా విషయ నిపుణులచే మోడల్ ప్రశ్నాపత్రాలను రూపొందించి అతి తక్కువ ధరకే విద్యార్థులకు అందజేస్తున్నామని చెప్పారు. ప్రతిభావంతులైన విద్యార్థులతో పాటు వెనుకబడిన విద్యార్థులను కూడా దష్టిలో పెట్టుకొని పబ్లిక్ పరీక్షలలో అత్యుత్తమ ఫలితాలను సాధించే లక్ష్యంతో మోడల్ ప్రశ్నాపత్రాలు తయారు చేశామన్నారు. అన్ని సబ్జెక్టులను ఒకే పుస్తకంగా తయారుచేసి తెలుగు, ఇంగ్లీష్ మీడియం లో ముద్రించామన్నారు.

## పెండింగ్ సమస్యలు పరిష్కరించాలి

**కడప అర్బన్ :** ఉపాధ్యాయ, విద్యారంగ సమస్యలు వెంటనే పరిష్కరించాలని ఎస్‌టియు రాష్ట్ర మాజీ ప్రధాన కార్యదర్శి ఎం.రఘునాథరెడ్డి డిమాండ్ చేశారు. బుధవారం ఎస్‌టియు ఆధ్వర్యంలో కలెక్టరేట్ ఎదుట పెండింగ్ సమస్యలు పరిష్కరించాలని ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉపాధ్యాయులను ప్రభుత్వం మానసిక వేదనకు గురి చేస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. సిపిఎస్ రద్దు చేయకుండా చర్చల పేరుతో కాలయాపన చేయడం సమంజసం కాదన్నారు. పెండింగ్ సమస్యలు పరిష్కరించకపోతే ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు పి.రమణారెడ్డి, ప్రధాన కార్యదర్శి చెన్నకేశవరెడ్డి, రాష్ట్ర నాయకులు దాదాపీర్, నరసింహారెడ్డి, సంగమేశ్వరరెడ్డి, శివారెడ్డి, విజయ భాస్కర్ పాల్గొన్నారు.

## 'ఉక్కు' పాదయాత్రకు అనుమతి ఎందుకు ఇవ్వరు?

### డిఎస్‌పి కార్యాలయం ఎదుట సిపిఐ నిరసన

**జమ్మలమడుగు :** ఉక్కు పరిశ్రమ సాధన కోసం సిపిఐ తలపెట్టిన పాదయాత్రకు పోలీసులు ఎందుకు అనుమతి ఇవ్వరో సమాధనం చెప్పాలని, అనుమతి ఇవ్వకపోవడం రాజ్యాంగ విరుద్ధమని సిపిఐ జిల్లా కార్యదర్శి గాలి చంద్ర, నియోజకవర్గ కార్యదర్శి ఎన్.వి.సుబ్బారెడ్డి పేర్కొన్నారు. బుధవారం జమ్మలమడుగు పట్టణంలోని పోలీసు డివిజనల్ కార్యాలయం ఎదుట నిరసన తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కడప ఉక్కు పరిశ్రమ సాధన కోసం సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కె. రామకృష్ణ నేతృత్వంలో ఈనెల 9న పాదయాత్ర కన్నతీర్థం నుంచి అనుమతి కోరుతూ ఎస్‌పి, జమ్మలమడుగు, ప్రొద్దుటూరు, మైదుకూరు డిఎస్‌పిలకు రాతపూర్వకంగా విన్నవించుకున్నా ఇవ్వలేదని, ఎందుకు ఇవ్వరో రాతపూర్వకంగా కారణాలు తెలపాలని డిమాండ్ చేశారు. పోలీసులు అడ్డుపెట్టుకొని ప్రభుత్వం ఎక్కువ రోజులు పాలన సాగించలేదని వారు తేల్చి చెప్పారు.

## ప్రతి ఒక్కరికీ సొంతిల్లు : మెప్మా పీడీ


సమావేశంలో మాట్లాడుతున్న మెప్మా అధికారి

**ప్రజాశక్తి - పులివెందుల రూరల్**

అర్హులైన ప్రతి ఒక్కరికీ సొంతిల్లు ప్రభుత్వం కల్పిస్తోందని అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని మెప్మా పీడీ రామ్మోహన్‌రెడ్డి పేర్కొన్నారు. బుధవారం స్థానిక మున్సిపల్ కార్యాలయంలో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జగనన్న లే అవుట్‌లో గృహాలు మంజూరైన లబ్ధిదారులకు, డ్వాక్రా మహిళలకు రూ. 35 వేల రుణాలు మంజూరు చేస్తామని, అవకాశాన్ని అర్హులు సద్వినియోగం చేసుకోవాలని పేర్కొన్నారు. కమిషనర్ నరసింహారెడ్డి మాట్లాడుతూ జగనన్న కాలనీల్లో పలు రకాల అభివృద్ధి పనులను యుద్ధ ప్రాతిపదికన జరుగుతున్నాయని చెప్పారు. లీడ్ బ్యాంకు డిస్ట్రిక్ట్ మేనేజర్ మాట్లాడుతూ రూ. 35 వేల రుణాలు మంజూరు చేయడానికి బ్యాంకులు తక్షణమే చర్యలు తీసుకోవాలని తెలిపారు. సాంకేతిక సమస్యలు ఏవైనా ఉంటే తమ దృష్టికి తీసుకురావాలని సూచించారు. సమన్వయ అధికారి ఆంజనేయులు మాట్లాడుతూ మెప్మా రిసోర్స్ పర్సన్స్, కమ్యూనిటీ ఆర్గనైజర్లు ప్రణాళికయుతంగా సంఘం తీర్మానాలను బ్యాంకులను సమన్వయం చేసుకోవాలని సూచించారు వార్డు వెల్ఫేర్ అసిస్టెంట్లు వారికి కేటాయించిన లాగిన్‌లో రూ. 35 వేల రుణం పొందిన వారి వివరాలు ఎప్పటికప్పుడు నమోదు చేయాలన్నారు. కార్యక్రమంలో పులివెందుల మున్సిపాలిటీ పరిధిలోని అన్ని బ్యాంకు మేనేజర్లు, మెప్మా రిసోర్స్ పర్సన్స్, కమ్యూనిటీ ఆర్గనైజర్లు, వార్డు వెల్ఫేర్ అసిస్టెంట్లు పాల్గొన్నారు.

## స్వచ్ఛందంగా వీధి లైట్లు ఏర్పాటు


వీధిలైట్లు ఏర్పాటు చేయిస్తున్న కరీం

**ప్రజాశక్తి-చాపాడు**



మండల పరిధిలోని ఖాదర్‌పల్లిలో ఎస్‌ఆర్‌ఇ టిడిపి కువైట్ హవల్లి గవర్నరేట్ మైనారిటీ కో-ఆర్డినేటర్ తొట్టి అబ్బుల్ కరీం సొంత నిధులతో బుధవారం వీధిలైట్లు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు, మైదుకూరు టిడిపి నియోజకవర్గ ఇన్ చార్జి పుట్టా సుధాకర్ యాదవ్ స్ఫూర్తితో ప్రజా సేవలో భాగంగా ఊరి ప్రజల కోసం వీధి లైట్లు ఏర్పాటు చేశామన్నారు. గ్రామంలో పలు వీధులలో లైట్లు లేక ప్రజలు ఇబ్బందులు పడుతున్నారన్నారు. రాత్రి సమయాలలో విష పురుగుల సంచారం పెరిగిందన్నారు. సమస్యను గుర్తించి సొంత ఖర్చుతో వీధిలైట్లు ఏర్పాటు చేశామన్నారు. ప్రజల సమస్యలను పరిష్కరించడంలో, ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో ముందుంటామని తెలిపారు. గ్రామంలో వీధిలైట్లు ఏర్పాటు చేసిన అబ్దుల్ కరీంను ప్రజలు అభినందిస్తున్నారు.

## కాలువలోకి దూసుకెళ్లిన లారీ

**ప్రజాశక్తి - జమ్మలమడుగు రూరల్**


అదుపు తప్పి కాల్వ వద్ద ఆగిన లారీ

మండలంలోని సున్నపు రాళ్లపల్లె దగ్గర బుధవారం ఉదయం 11 గంటల సమయంలో మైలవరం దక్షిణ కాలువలోకి ఫ్లై యాష్ లారీ దూసుకెళ్లిన సంఘటన చోటు చేసుకుంది. వివరాలు.. మైలవరం మండలంలోని దాల్మియా నుంచి ఎర్రగుంట్ల మండలం రాయలసీమ థర్మల్ పవర్ ప్రాజెక్టుకి బూడిద కోసం బయలుదేరిన లారీ సున్నపురాళ్ల పల్లె కాలువ వంతెనపై వద్దకు రాగానే అక్కడ ఉన్న ఏర్పడిన గుంతను తప్పించబోయి సమీపంలోని కాలువలోకి దూసుకెళ్లింది. ఈ ప్రమాదంలో ఎవరికి ఎలాంటి ప్రమాదం జరగలేదు. ఈ గుంత ఏర్పడి దాదాపు రెండు సంవత్సరాలు కావస్తోంది. ఈ మార్గం గుండా ప్రముఖ పుణ్యక్షేత్రమైన కన్యతీర్థం, ఆర్టీపీపీకి ప్రజలు, కార్మికులు నిత్యం ప్రయాణం చేస్తుంటారు. రాత్రి వేళల్లో ప్రయాణం చాలా ప్రమాదకరంగా ఉంటుందని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. సంబంధిత అధికారులు స్పందించి మైలవరం దక్షిణ కాలువ వంతెనపై ఏర్పడిన గుంతను పూడ్చి ప్రమాదాలను అరికట్టాలని కోరుతున్నారు.

## పల్లవోలులో డిజిటల్ లైబ్రరీ

**ప్రజాశక్తి - చాపాడు**


నిర్మాణంలో ఉన్న డిజిటల్ లైబ్రరీ

మండల పరిధిలోని పల్లవోలు పంచాయతీలో వైఎస్ఆర్ డిజిటల్ లైబ్రరీ ఏర్పాటు చేస్తున్నారు. డిజిటల్ లైబ్రరీ భవనాన్ని రూ.16 లక్షల వ్యయంతో 690 చదరపు అడుగుల విస్తీర్ణంలో నిర్మిస్తున్నారు. ప్రస్తుతం భవన నిర్మాణ పనులు కొనసాగుతున్నాయి. వైస్ ఎంపీపీ నగిర్తి సుందరమ్మ ఆధ్వర్యంలో డిజిటల్ లైబ్రరీ నిర్మాణం కొనసాగుతోంది. వర్క్ ఫ్రం హోమ్ విధానాన్ని బలోపేతం చేయడమే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం డిజిటల్ లైబ్రరీ ఏర్పాటుకు నడుం బిగించింది.. ఈ డిజిటల్ లైబ్రరీ ఏర్పాటు అనంతరం మౌలిక సదుపాయాల కల్పన కోసం చర్యలు చేపడుతున్నారు. దశల వారీగా ప్రతీ గ్రామ పంచాయతీలో డిజిటల్ లైబ్రరీ ఏర్పాటు చేసేందుకు చర్యలు తీసుకుంటున్నామని ఎంపిడిఒ శ్రీధర్ నాయుడు, పిఆర్ ఏఈ ఈశ్వరయ్య తెలిపారు.

## ఘనంగా వైఎస్ జార్జిరెడ్డి వర్ధంతి

**ప్రజాశక్తి - పులివెందుల టౌన్**

కీ.శే. ముఖ్యమంత్రి డాక్టర్ వై.ఎస్? రాజశేఖర్ రెడ్డి సోదరుడు వై.ఎస్. జార్జి రెడ్డి 23వ వర్ధంతి వేడుకలను బుధవారం పులివెందులలో ఘనంగా నిర్వహించారు. వై.ఎస్. కుటుంబ సభ్యుల శ్మశాన వాటికలో జార్జిరెడ్డి సమాధిపై ఆయన సతీమణి వై.ఎస్. భారతి దేవి రాజశేఖర్ రెడ్డి సతీమణి వై.ఎస్.విజయమ్మ పుష్ప గుచ్చం ఉంచి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం వైఎస్ ఆడిటోరియంలో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. కార్యక్రమంలో మున్సిపల్ వైసిపి ఇన్‌ఛార్జి వై.ఎస్. మనోహర్‌రెడ్డి, మార్కెట్ యార్డ్ చైర్మన్ చిన్నప్ప, వైఎస్ కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## బిసిలకు నిజమైన నేస్తం కాంగ్రెస్

**ప్రజాశక్తి-ప్రొద్దటూరు**

బిసిలకు నిజమైన నేస్తం కాంగ్రెస్ పార్టీ ఒక్కనేనని ఆ పార్టీ ఇన్‌ఛార్జి నజీర్ పేర్కొన్నారు. స్థానిక పార్టీ కార్యాలయంలో బుధవారం ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఓట్ల కోసం వైసిపి, టిడిపిలు కుయుక్తులు పడుతున్నాయని విమర్శించారు. రెండు పార్టీలు పుట్టకముందే కాంగ్రెస్ పార్టీ బిసిలకు సముచిత స్థానం కల్పించిందని చెప్పారు. ముఖ్యమంత్రి జగన్‌రెడ్డికి బిసిల పట్ల చిత్తశుద్ధి ఉంటే ముఖ్యమంత్రి, వైసిపి అధ్యక్ష పదవుల్లో ఏదో ఒకటి బిసిలకు కేటాయించాలని డిమాండ్ చేశారు. బిసి కార్పొరేషన్‌కు వంద కోట్లు విడుదల చేయాలన్నారు.

# కాలుష్యం నివారించాలని రాస్తారోకో

### రోడ్డుపై బైఠాయించిన మహిళలు నిలిచిన వాహనాల రాకపోకలు


రోడ్డుపై రాస్తారోకో నిర్వహిస్తున్న మహిళలు

**ప్రజాశక్తి-ఎర్రగుంట్ల**

మండల పరిధిలోని చిలంకూరు గ్రామంలో ఏర్పాటు చేసిన ఫ్లయాస్ వల్ల కాలుష్యం అధికమవుతోందని, వెంటనే నివారించాలని గ్రామానికి చెందిన మహిళలు బుధవారం రాస్తారోకో నిర్వహించారు. ఆర్‌టిపిపి నుంచి చిలంకూరు మీదుగా వెళ్లే వాహనాలను ఆపి రోడ్డుపై బైటాయించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఫ్లయాస్ టిప్పర్ల వల్ల రోజురోజుకూ కాలుష్యం అధికమవుతోందని చెప్పారు. ఆర్‌టిపిపి నుంచి చిలంకూరు మీదుగా జువారి, భారతి, ఐసిఎల్ కర్మాగారాలకు వందలాది వాహనాల్లో నిత్యం ఫ్లయాష్‌ను తరలిస్తున్నారని పేర్కొన్నారు. టిప్పర్లతో రవాణా చేస్తున్నందున రోడ్డు వెంబడి బూడిద పడుతుండంతో కాలుష్యం ప్రమాద స్థాయికి చేరుకుందని వాపోయారు. దీని కారణంగా స్థానిక ఇళ్లు ఫ్లయాస్ దుమ్ముతో నిండిపోతున్నాయని, ఇళ్లల్లో ఉండలేకపోతున్నామని మహిళలు ఆవేదన వ్యక్తం చేశారు. చిరు వ్యాపారులు తయారుచేసే తినుబండారాల మీద కూడా పడుతుండటంతో వాటిని తిన్న ప్రజలు అనేక రకాల వ్యాధులకు గురవుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. డబ్బు సంపాదనే పరమావధిగా భావించి ఫ్లయాస్ రవాణా యజమానుల వల్ల తమ జీవితాలను, ఆరోగ్యాలను నాశనమవుతున్నాయని చెప్పారు. ఫ్లయాస్ దుమ్మును రోజూ పీల్చడం వల్ల శ్వాసకోస, కేన్సర్ వంటి రోగాల బారిన పడుతున్నామని వాపోయారు. .స్థానికంగా రెండు ప్రయివేట్ పాఠశాలలున్నాయని, చిన్న పిల్లలు ఎక్కువగా తిరిగే ప్రాంతమైనా అధిక స్పీడ్‌తో వాహనాలు నడుపుతున్నారని, దీని వల్ల విద్యార్థులు భయభ్రాంతులకు గురవుతున్నారని చెప్పారు. మంగళవారం రాత్రి రెండు టిప్పర్‌లను ఆపితే ఇవి స్థానిక ఎమ్మెల్యేకు చెందినవని, వీటిని ఆపుతారా అంటూ డ్రైవర్లు బెదిరిస్తున్నారని మహిళలు ఆరోపిస్తున్నారు. ఫ్లై యాష్‌ను ఓపెన్ ట్రక్‌లలో కాకుండా ట్యాంకర్లలో రవాణా చేయాలనే నిబంధనలు ఉన్నా అధికారుల నిర్లక్ష్యం వల్ల వాహన యజమానులు నిబంధనలు తుంగలో తొక్కుతున్నారని పేర్కొన్నారు. ఓపెన్ ట్రక్‌లలో రవాణా చేయడం వల్ల రోడ్డుపైన వాహనాలు ప్రయాణించేటప్పుడు గాలికి వెనుక వస్తున్న ద్విచక్ర వాహనదారులు కళ్లలో పడి ప్రమాదాలు జరుగుతున్నాయని చెప్పారు. వాహనాలను తమ ఇళ్ల మధ్య నుంచి కాకుండా మరో దారి గుండా రవాణా చేసేలా అధికారులు, యజమాన్యాలు చర్యలు తీసుకోవాలని కోరారు. ఇప్పటికైనా రెవెన్యూ అధికారులు, కాలుష్య నియంత్రణ మండలి అధికారులు ఈ సమస్యపై దృష్టి సారించి ఫ్లయాస్ రవాణా చేసే వాహనాలను ఈదారిలో వెళ్లకుండా చూడాలని స్థానికులు, మహిళలు కోరుకుంటున్నారు.

### పిల్లలు ఆహారం తినలేకపోతున్నారు



ఈ దారి గుండా వెళ్లే ఫ్లయాస్ వాహనాల రవాణా వల్ల దుమ్ము ధూళి అధికమైంది. పాఠశాలలో పిల్లలు తినే ఆహారంపై పడుతుండడంతో వారు తినలేక ఇబ్బందులు పడుతున్నారు.

**-గంగరాజు, కరస్పాండెంట్, శ్రీ సాయి స్కూల్.**

### ఇళ్లల్లో ఉండలేకపోతున్నాం



ఈ ఫ్లయాస్ దుమ్ము కారణంగా ఇళ్లల్లో ఉండలేకపోతున్నాం. దుమ్ము ధూళి కారణంగా శ్వాసకోశ సంబంధిత వ్యాధులతో రోజు ఆస్పత్రుల చుట్టూ తిరగాల్సిన పరిస్థితి ఏర్పడింది, అధికారులు వెంటనే నివారణకు చర్యలు తీసుకోవాలి.

**-లక్ష్మీదేవి, స్థానికురాలు**

# ఇంటి వద్దకే వైద్యం : డిఎంహెచ్ఒ

**ప్రజాశక్తి -ఖాజీపేట**

ఫ్యామిలీ ఫిజీషియన్ కాన్సెప్ట్ ద్వారా గ్రామాల్లోని ప్రతి ఇంటి వద్దకే వైద్యం అందుతుందని జిల్ల వైద్య ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ కె. నాగరాజు పేర్కొన్నారు. స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలోని పుల్లూరు సచివాలయంలో బుధవారం నిర్వహించిన 'ఫ్యామిలీ ఫిజీషియన్ కాన్సెప్ట్'ను ఆయన పర్యవేక్షించారు. కుటుంబ డాక్టర్ విధానంలో వైద్యులు గర్భిణులను, బాలింతులకు, చిన్నారుల ఆరోగ్య పరిస్థితిని తెలుసుకుని వారికి ఏదైనా జబ్బులుంటే చికిత్స చేసి మందులిస్తారని చెప్పారు. ప్రస్తుత సీజన్‌లో ప్రతి ఒక్కరూ వ్యక్తిగత, పరిసరాల శుభ్రత పాటించాలని సూచించారు. అంగన్వాడీ కేంద్రాలను, పాఠశాలలను సందర్శించి విద్యార్థులకు ఆరోగ్య విద్య ద్వారా వ్యాధులపై అవగాహన కల్పిస్తారని చెప్పారు. ప్రతి శుక్రవారమూ డ్రైడే తప్పక పాటించాలని సూచించారు. రోజూ లార్వా, జ్వరాల తీవ్రతను బట్టి సర్వే చేయాలని వైద్య సిబ్బందికి సూచించారు. దోమలు వృద్ధి చెందకుండా నిల్వ ఉన్న నీటిని నివారించాలని సూచించారు. ప్రతి ఒక్కరూ దోమ తెరలు వాడేలా అవగాహన కల్పించాలని పేర్కొన్నారు. ఆయన వెంట డిప్యూటీ జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ ఉమా మహేశ్వరకుమార్, వైద్యాధికారి డాక్టర్ బాలకొండ్రాయుడు, 104 డాక్టర్ అర్బన్ ఖాన్, మండల ఆరోగ్య విస్తరణ అధికారులు మాచనూరు రాఘవయ్య, బి.నాగభూషణం, యం వివి. ప్రసాద్, పుల్లూరు పంచాయతీ సెక్రటరీ పి. శ్రీనివాసులు, వెంకటసుబ్బమ్మ, శాంతమ్మ, హెల్త్ అసిస్టెంట్ యం. విజయభాస్కర్ రావు, డిఇఒ లలిత, ఆశా కార్యకర్తలు నూర్జాహన్, వరలక్ష్మి ,సచివాలయం సిబ్బంది పాల్గొన్నారు.


వైద్యులకు సూచనలిస్తున్న డిఎంహెచ్ఒ నాగరాజు

# ఎట్టకేలకు కొండాపురంలో ఆగిన ప్యాసింజర్ రైలు

### - సంబరాలు చేసుకున్న స్థానికులు

**ప్రజాశక్తి-కొండాపురం**

ఎంతో కాలం నుంచి ఎదురు చూస్తున్న ప్యాసింజరు రైలు ఎట్టకేలకూ స్థానిక రైల్వేస్టేషన్‌లో బుధవారం ఉదయం 7.15 గంటలకు ఆగింది. స్థానికులు ఆనందంతో రైలుకు టెంకాయకొట్టి పూజలు చేశారు. వివరాలు.. కరోనా ప్రారంభమైనప్పటి నుంచి స్టేషన్‌లో ఒక్క ప్యాసింజరు రైలూ ఆగేది కాదు. దీంతో ప్రయాణికులు, వ్యాపారులు తీవ్ర ఇబ్బందులు పడేవారు. పలుమార్లు ప్రజా సంఘాలు, ప్రతిపక్షాలు ధర్నాలు చేశాయి. గత నెల 29న కొండాపురం పర్యటించిన దక్షిణమధ్య రైల్వే జనరల్ మేనేజర్‌కు మండల వాసులు ప్యాసింజర్ రైలు ఆపాలని వినతి పత్రాలు అందజేశారు. స్పందించిన ఆయన ప్రజలు రైల్వేకు సహకరించి టికెట్లు కొనుగోలు చేయాలని, అప్పుడే రైలు ఆపుతామని హామీ ఇచ్చారు. అందుకు అఖిలపక్ష నాయకులు, ప్రజలు సమ్మతించడంతో బెజవాడ-ధర్మవరం, ధర్మవరం- బెజవాడ (17215,17216) రైళ్ల నిలిపివేతకు అనుమతులు మంజూరు చేశారు. బుధవారం బెజవాడ-ధర్మవరం రైలు ఆగడంతో స్థానికులు సంతోషంతో పూజలు చేశారు. రైళ్ల నిలిపివేతకు సహకరించిన ప్రజాప్రతినిధులకు, రైల్వే అధికారులకు కొండాపురం ప్రజలు కృతజ్ఞతలు తెలియజేశారు.


ప్యాసింజర్ రైలుకు తోరణాలు కడుతున్న స్థానికులు

# కోర్టు ఆదేశాలు పూర్తిగా అమలు కాలేదు : ఆర్‌డిఒ

**ప్రజాశక్తి - ప్రొద్దుటూరు (పుట్టపర్తి సర్కిల్)**

హైకోర్టు ఆదేశాలు పూర్తిగా అమలు కాలేదని శిథిలాలు తొలగించి స్థల యజమానులకు అప్పగిస్తేనే పూర్తిగా ఉత్తర్వులు అమలు చేసినట్లని ఆర్‌డిఒ శ్రీనివాసులు పేర్కొన్నారు. బుధవారం స్థానిక అర్ అండ్‌బి అతిథి గృహంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు. వాజపేయి నగర్ ఆక్రమిత కట్టడాలను కూల్చివేసినప్పటి నుంచి పలు ప్రజా సంఘాలు, పార్టీల నాయకులు వివిధ రకాల ఆరోపణలు చేస్తున్నారని పేర్కొన్నారు. వాజపేయి నగర్ వాసులకు వాస్తవాలు తెలుసన్నారు. హైకోర్టు ద్వారా అధికారులకు అందిన ఉతర్వులను అమలు చేశామని చెప్పారు. కడప ల్యాండ్ గ్రాబింగ్ కోర్ట్ ఉత్తర్వులు అమలు చేసి శిథిలాలు తొలగించి స్థల యజమానులకు అప్పగిస్తేనే పూర్తిగా ఉత్తర్వులు అమలు చేసినట్లని ఆయన తెలిపారు. కడప కలెక్టర్ ఆదేశాల మేరకు నిర్వాసితులకు జగనన్న కాలనీలో స్థలం కేటాయించి తాజాగా స్థానిక ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్ రెడ్డి భూమి పూజ నిర్వహించి ఇళ్ల నిర్మాణాలు మొదలు పెట్టారన్నారు. త్వరలో 130 ఇళ్ల నిర్మాణాలు పూర్తి చేసి వాజపేయి నగర్ వాసులకు అందివ్వనున్నట్లు తెలిపారు. తాను వాజపేయి నగర్ వాసుల సంక్షేమం కొరకు హైకోర్టు ఉత్తర్వులు వెలువడిన నాటి నుండి వారికి అండగా నిలుస్తున్నానని చెప్పారు. హైకోర్టు ఉత్తర్వుల మేరకే ఆక్రమిత ఇళ్లను కూల్చామని స్పష్టం చేశారు. రాజకీయ పార్టీల నాయకులు సంయమనం పాటించి అధికారులకు సహకరించాలని కోరారు.

## రాబోవు ఎన్నికల్లో వైసిపికి బుద్ధి చెప్పాలి

**ప్రజాశక్తి - వేంపల్లె**


రోడ్ల దుస్థితి చూపుతున్న టిడిపి నాయకులు

గ్రామాలను అభివృద్ధి చేయని వైసిపికి రాబోవు ఎన్నికల్లో ప్రజలు బుద్ధి చెప్పాలని ఎమ్మెల్సీ బిటెక్ రవీంద్రారెడ్డి కోరారు. మండలంలోని ముత్తుకూరు గ్రామంలో టిడిపి ఆధ్వర్యంలో ఇదేం కర్మ కార్యక్రమం నిర్వహించారు. ఇంటింటికి వెళ్లి ప్రభుత్వ వైఫల్యాలను ప్రజలకు వివరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పులివెందుల వాసి అయిన వై.ఎస్. జగన్‌ను గెలిపించి సిఎం చేస్తే గ్రామాల్లోని సమస్యలను పట్టించుకోకపోవడం శోచనీయం అన్నారు. సిఎం సొంత పులివెందుల నియోజకవర్గంలోని ముత్తుకూరు గ్రామంలో రోడ్లు అధ్వానంగా ఉన్నాయని తెలిపారు. సిఎంగా జగన్‌ను గెలిపిం చినందుకు ఇదేం ఖర్మ అని ప్రజలు అనుకొంటున్నారని చెప్పారు. వైసిపి పాలనలో మౌలిక వసతులు లేని రాష్ట్రంగా ఆంధ్రప్రదేశ్ ఉందన్నారు. రైతులకు చెందిన మోటర్లకు మీటర్లు బిగిస్తే తానే స్వయంగా వెళ్లి పగుల గొట్టాతానని చెప్పారు. ఇప్పుడే ఆయన మోటర్లను ప్రోత్సహిస్తున్నారని విమర్శించారు. టిడిపిని ప్రజలు అశ్వీర్వదించి తనకు ఒక సారి అవకాశం ఇవ్వాలని కోరారు. కార్యక్రమంలో టిడిపి మండల కన్వీనర్ రామమునిరెడ్డి, ఫైనాన్స్ కార్పొరేషన్ మాజీ డైరెక్టర్ మహమ్మద్ షబ్బీర్, ముత్తుకూరు టిడిపి నాయకులు తుపాకుల పక్కిరారెడ్డి, సిరిగిరెడ్డి లక్ష్మి నారాయణ రెడ్డి, ఆసం రామాంజనేయరెడ్డి, రోషిరెడ్డి, రామిరెడ్డి సుదర్శన్ రెడ్డి, ఆసం గంగిరెడ్డి, తెలుగు రైతు జిల్లా అధ్యక్షుడు బాలస్వామిరెడ్డి, జిల్లా ఉపాధ్యక్షుడు జగన్నాథరెడ్డి, అల్లాబక్ష్, మైనార్టీ మండల కన్వీనర్ తెలంగాణ వలి, గొగుల మల్లికార్జున, వీరబద్ర, యాసిన్, మహబూబ్ షరీఫ్, టిడిపి నాయకులు పాల్గొన్నారు.

## 17వ రోజుకు విద్యుత్ కాంట్రాక్ట్ కార్మికుల సమ్మె

**ఎర్రగుంట్ల :**మండల పరిధిలోని ఆర్‌టిపిపిలో బుధవారం మూడవరోజు టూల్ డౌన్ సమ్మెను రీజినల్ జెఎసి ఆధ్వర్యంలో కాంట్రాక్ట్ కార్మికులందరూ తమ టూల్ గదుల వద్ద నిర్వహించారు. 17 రోజుల నుంచి నిరసనలు చేస్తున్నా ఎలాంటి చర్చలకు తావివ్వకుండా యాజమాన్యం నిమ్మకు నీరు ఎత్తినట్లు వ్యవహారించడం దారుణమని వాపోయారు. తమ సమస్యపై స్పందించాలని, లేకుంటే కాంట్రాక్టు కార్మికులు రోడ్డు ఎక్కాల్సి వస్తుందని హెచ్చరించారు.

## గొర్రెల కాపర్లకు అవగాహన సదస్సు

**ప్రజాశక్తి- జమ్మలమడుగు**


అవగాహన కల్పిస్తున్న డిప్యూటీ డైరెక్టర్

గొర్రెలు, మేకల కాపర్లకు అవగాహన సదస్సు రెండు రోజులు పాటు నిర్వహించినట్లు జమ్మల మడుగు పశు సంవర్ధక శాఖ డిప్యూటీ డైరెక్టర్ డాక్టర్ శ్రీనివాసులు తెలిపారు. బుధవారం జమ్మలమడుగు పట్టణంలోని పశుసంవర్ధక శాఖ కార్యాలయంలో డివిజన్ స్థాయి అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సదస్సులో డివిజన్ పరిధిలోని దాదాపు 40 మంది రైతులకు లాభసాటి గొర్రెల, మేక పెంపకం గురించి శిక్షణ అందించామని అన్నారు. శిక్షణను షెపర్డ్ ట్రెనింగ్ సెంటర్ నంద్యాల ఆధ్వర్యంలో నిర్వహించామన్నారు. క్షేత్రస్థాయి పర్యటన కూడా చేశామన్నారు. కార్యక్రమంలో జమ్మలమడుగు పశుసంవర్ధక శాఖ అసిస్టెంట్ డైరెక్టర్ డాక్టర్ శ్రీధర్‌రెడ్డి, డాక్టర్ జి.జాన్ సుధాకర్, డాక్టర్ ఎం.శ్రీనివాస్ రెడ్డి, డాక్టర్ రామసుబ్బారెడ్డి పాల్గొన్నారు.

## బిసిల పట్ల కపట నాటకం

### - పిసిసి మీడియా చైర్మన్ తులసిరెడ్డి

**ప్రజాశక్తి - వేంపల్లె**

బిసిల ఓట్ల కోసం వైసిపి, టిడిపి కపట నాటకం ఆడుతూ మొసలి కన్నీరు కారుస్తున్నాయని పిసిసి మీడియా చైర్మన్ తులసిరెడ్డి పేర్కొన్నారు. బుధవారం ఆయన విలేకర్లతో మాట్లాడుతూ బిసిలకు నిజమైన నేస్తం కాంగ్రెస్ ఒక్కటేనని చెప్పారు. టిడిపి, వైసిపి పుట్టకముందే 1970లోనే కాంగ్రెస్ పార్టీ బిసిలకు విద్య, ఉద్యోగాల్లో 25 శాతం రిజర్వేషన్లు కల్పించిందని చెప్పారు. 2008లోనే కాంగ్రెస్ పార్టీ బిసి విద్యార్థులకు ఫీజు రీయింబర్స్‌మెంట్, స్కాలర్‌షిప్ ప్రవేశపెట్టిందని చెప్పారు. ముఖ్యమంత్రి జగన్‌రెడ్డికి బిసిల పట్ల చిత్తశుద్ధి ఉంటే వైసిపి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న జయహో బిసి సభలోనే ముఖ్యమంత్రి, లేదా పార్టీ అధ్యక్ష పదవుల్లో ఏదో ఒకటి ప్రటించాలని డిమాండ్ చేశారు. అలాగే ఒకొక్క బిసి కార్పొరేషన్‌కు రూ.100 కోట్లు విడుదల చేస్తున్నట్లు సభలో ప్రకటించాలని కోరారు.

## జాతీయ స్థాయి బాక్సింగ్ పోటీలకు విద్యార్థి ఎంపిక

**ఖాజీపేట :**స్థానిక ఆర్ఇఎస్ జూనియర్ కళాశాలకు చెందిన విద్యార్థి బి అఫ్తాబ్ జాతీయస్థాయి బాక్సింగ్ పోటీలకు ఎంపికైనట్లు కళాశాల ప్రిన్సిపల్ వెంకటేశ్వర్లు బుధవారం తెలిపారు. ఈ నెల 16 నుంచి 21 వరకు విశాఖపట్నంలో జాతీయ స్థాయి బాక్సింగ్ పోటీలు నిర్వహిస్తారు. ఈ సందర్భంగా కళాశాల చైర్మన్, కరస్పాండెంట్ డిఎల్ రవీంద్రారెడ్డి విద్యార్థికి అభినందనలు తెలిపారు. భవిష్యత్తులో ఇంకా జాతీయ స్థాయిలో ప్రతిభ కనబరచాలని ఆకాంక్షించారు.

## భూహక్కు పథకం రైతులకు ఉపయోగం : ఎంపిపి

**ప్రజాశక్తి -వేంపల్లె**

భూ సమస్యల పరిష్కారానికే శాశ్వత భూ హక్కు పథకం ఎంతో ఉప యోగ పడుతుందని ఎంపిపి లక్ష్మి గాయత్రి పేర్కొన్నారు. మండలంలోని ముత్తు కూరులో భూహక్కు పథ:కానికి సంబంధించి రైతుల కు పత్రాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ భూ హక్కు పథకం రైతులకు ఎంతో ప్రయోజనం అన్నారు. ఈ పథకం ద్వారా భవిష్యత్తులో ఎవరూ రికార్డు లను తారుమారు చేయకుండా డిజిటల్ రికార్డులను తయారు చేస్తారన్నారు. శాశ్వత భూ హక్కు పథకం ద్వారా రైతుల భూములకు సంపూర్ణ రక్షణ ఉంటుందన్నారు. కొన్ని దశాబ్దాలుగా గ్రామీణ ప్రాంతాల్లో నెలకొన్న భూ సమస్యలను పరిష్కరించేందుకు సిఎం జగన్ శాశ్వత భూహక్కు - భూరక్ష పథకాన్ని ప్రవేశ పెట్టడం జరిగిందని చెప్పారు. రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా ఈ పథకాన్ని అమలు చేస్తున్నారని అన్నారు. కార్యక్రమంలో తహశీల్దార్ చంద్రశేఖర్ రెడ్డి, ఎంపిటిసి చంద్ర ఓబుల్ రెడ్డి, రైతులు పాల్గొన్నారు.

## అలరించిన బండలాగుడు పోటీలు

**ప్రజాశక్తి-ఖాజీపేట**


పోటీలను ప్రారంభిస్తున్న పుట్టా సుధాకర్‌యాదవ్

మండల పరిధిలోని పత్తూరు సమీ పంలో ఆలయంలో శ్రీశ్రీశ్రీ భగవాన్ కాశిరెడ్డి నాయన స్వామి 26వ ఆరాధనోత్సవాల సందర్భంగా బుధవారం బండలాడుగు పోటీలు నిర్వహించారు. ముందుగా స్వామివారికి మహాగణపతి, అన్నపూర్ణాదేవి, అభిషేక అర్చనలు నిర్వహించారు. సీతారామాంజనేయ స్వామి చెక్క బృంద సభ్యులు వారు చెక్కభజన నిర్వహించారు. అనంతరం నిర్వహించిన బండలాగుడు పోటీలను మైదుకూరు నియోజకవర్గం టిడిపి ఇన్‌ఛార్జి పుట్టా సుధాకర్ యాదవ్, మండల కన్వీనర్ తిప్పిరెడ్డి లక్ష్మిరెడ్డి పోటీలు ప్రారంభించారు. పత్తూరు గ్రామ నాయకులు పిచ్చి నాయుడు, రామానాయుడు, పుల్లయ్య నాయుడు, పత్తూరు ఉపసర్పంచ్ ముత్తూరు రమణ, ఆలయ కమిటీ ప్రతినిధులు పుట్టా సుధాకర్ యాదవ్, టిడిపి మండల అధ్యక్షులు తిప్పిరెడ్డి లక్ష్మిరెడ్డికి ఘనంగా స్వాగతం పలికి సన్మానించారు. గెలుపొందిన విజేతలకు బహుమతులను అందజేశారు. బండలాగుడు పోటీలకు రూ. 50 వేల సాయం అందజేశారు. అనంతరం స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో టిడిపి నాయకులు, కడప మార్కెట్ యార్డ్ మాజీ డైరెక్టర్ సందుల నాగ శివారెడ్డి, రాముయాదవ్, గడ్డం జానకిరామ్, కమలాపురం గౌస్ మెద్దిన్, జెండాల మహబూబ్ బాషా, కమలాపురం ఫరూక్ అహ్మద్, హాజరత్ యాదవ్, టిడిపి నాయకులు పాల్గొన్నారు.

## రాష్ట్ర స్థాయి పోటీలకు 'గురుకులం' విద్యార్థులు

**పులివెందుల రూరల్ :**బెస్తవారిపల్లె డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గురుకుల (బాయ్స్) పాఠశాల, కళాశాల విద్యార్థులు రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికయ్యారు. అండర్ -19 విభాగంలో వాలీబాల్, హ్యాండ్ బాల్, నెట్ బాల్, రగ్బీ, బాస్కెట్ బాల్, ఖోఖో, కబడ్డీ అథ్లెటిక్స్ బ్యాడ్మింటన్, త్రో బాల్, టెన్నికాట్, అండర్-17 విభాగంలో హ్యాండ్ బాల్, కబడ్డీ, వాలీబాల్, రగ్బీ, పుట్ బాల్, సాఫ్ట్ బాల్, బేస్ బాల్, అండర్-14 విభాగంలో సాఫ్ట బాల్, బేస్ బాల్, రగ్బీ, రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికయ్యారని ప్రిన్సిపల్ నజరుల్లా తెలిపారు. కడపలో నిర్వహించిన జిల్లా స్థాయి పోటీల్లో వివిధ ఆటల పోటీల్లో 39 మంది ఎంపికయ్యారని పేర్కొన్నారు. ఎంపికైన వారిని ప్రిన్సిపల్‌తోపాటు వైస్ ప్రిన్సిపల్ వెంకటసుబ్బయ్య, పీడీ రామచంద్రారెడ్డి, ఉపాధ్యాయులు అభినందించారు.

## జెఎన్‌టియును సందర్శించిన విసి

**పులివెందుల టౌన్ :** స్థానిక జెఎన్‌టియు పులివెందుల ఇంజనీరింగ్ కళాశాలను బుధవారం వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ జి.రంగ జనార్దన్ సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన బిటెక్ ఫైనల్ ఇయర్ విద్యార్థులతో ముఖాముఖి నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన విద్యార్థులతో మాట్లాడుతూ తాను జర్మనీ వెళ్ళినప్పుడు, అక్కడ వర్సిటీలో విద్యా విధానం ఎలా ఉందో చూశానని చెప్పారు. జెఎన్‌టియు అనంతపురం, కాకినాడ అనుబంధ కళాశాలలైన పులివెందుల, కలికిరి, కాకినాడ, నరసరావుపేట, విజయనగరంలలో వందలాది మంది విద్యార్థులకు ఉచితంగా జర్మనీ వర్సిటీల్లో మాస్టర్స్ డిగ్రీ కల్పించానని చెప్పారు. అనంతపురం నుంచి 200 మందికి, కాకినాడ నుంచి 200 మందికి జర్మనీ భాష శిక్షణ ఇప్పించనున్నామని తెలిపారు. జర్మనీ వర్సిటీలకు చెందిన ప్రొఫెసర్లు ఇంటర్వ్యూ చేసి వంద మందిని ఎంపిక చేస్తారన్నారు. కార్యక్రమంలో ప్రొఫెసర్ జి.ఎస్.ఎస్. రాజు, వైస్ ప్రిన్సిపల్ ప్రొఫెసర్ ఆర్.రమణారెడ్డి, అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది పాల్గొన్నారు.

## పేదల సంక్షేమమే వైసిపి లక్ష్యం

**ప్రొద్దుటూరు :** పేదల సంక్షేమమే వైసిపి లక్ష్యమని ఎంఎల్ఎ రాచమల్లు ప్రసాదరెడ్డి పేర్కొన్నారు. స్థానిక మున్సిపల్ కార్యాలయంలో బుధవారం కౌన్సిలర్లు బాధితులకు సిఎంఆర్ఎఫ్ చెక్కులు అందజేశారు. ఈ సందర్భంగా ఎంఎల్ఎ మాట్లాడుతూ నియోజకవర్గంలోని 14 మందికి సుమారు రూ.5లక్షల 36 వేల చెక్కులను పంపిణీ చేశామన్నారు. పేదల ఆరోగ్యం పట్ల జగన్ ప్రభుత్వం చిత్తశుద్ధితో పనిచేస్తోందన్నారు. రాష్ట్రంలో ఏ ఒక్క పేద వ్యక్తీ డబ్బులు లేని కారణంగా ప్రాణం పోగొట్టుకోకూడదనే సదుద్దేశంతో సిఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ చేస్తున్నామన్నారు. కార్యక్రమంలో కౌన్సిలర్లు గరిశపాటి లక్ష్మిదేవి, రాగులశాంతి, చింతకుంట సరిత, వైసిపిపట్టణ అధ్యక్షుడు కామిశెట్టిబాబు, రాజుపాలెం, దొరసానిపల్లి సర్పంచులు పాల్గొన్నారు.

## శ్రీచైతన్య పాఠశాలలో ఘనంగా కలర్స్ డే

**వేంపల్లె :** స్థానిక శ్రీచైతన్య పాఠశాలలో బుధవారం ఘనంగా కలర్స్‌డే నిర్వహించారు నర్సరీ, ఎల్‌కెజి, యుకెజి చదివే విద్యార్థులు ఆయా కలర్స్‌తో కూడిన దుస్తులు వేసుకుని అందరినీ అలరించారు. అలాగే చిన్నారులతో సంస్కృతి కార్యక్రమాలు చేపట్టారు. ఈ సందర్భంగా కరస్పాండెంట్ చక్రపాణిరెడ్డి మాట్లాడుతూ కలర్స్ గురించి విద్యార్థులకు తెలియాలనే ఉద్దేశంతో ఇలాంటి కార్యక్రమాలు చేపట్టినట్లు చెప్పారు. రంగుల గురించి ప్రతి విద్యార్థి తెలుసుకోవాలన్నారు. అనంతరం సంస్కృతి కార్యక్రమాల్లో ప్రతిభ చూపిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్లు చేతన్‌రెడ్డి, శ్రీచైతన్యరెడ్డి, విద్యార్థులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.